The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu Newspaper in The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ట్రూపుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సంవత్సరం చందా రూ ౬-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. MONDAY 28-1-1935	ప్రకటనలకు వెల ప్రత్యేకము

103582

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ పుష్య బ॥ ౮ సోమవారము ౨౫-౪-౪౪ఫ. { సంచిక ౭౧

మా చిన్న కథ

తాతపెండ్లి

—(ఒక కథకుడు)

మునిపురమను ఖస్బా. అచట వీరశైవులమఠము. ఆదిగృహస్థులకు వాసయోగ్యము. కల్యాణమూర్తిగారు మఠాధిపతులు. వారిసహధర్మచారిణి అన్నపూర్ణ. అయ్యగారికనేక శిష్యవర్గము గలదు. వత్సరమునకొక రెండుమాసములు శిష్యుల గృహపావనార్థము పర్యటనము. తక్కిన ౧౦ మాసములు గృహనివాసము; భిక్షావృత్తి పూర్వులకు దొరతనమువారొసగిన క్షేత్రముల రాబడివలన నుదరపోషణ మొనరించువాడు. అతడు ముక్కోపి మూర్ఖుడు. (కాబట్టినకుండేటికిమూడేకాళ్ళనువారివలె) ఇంచుకవిద్యనభ్యసించినవాడైనను విద్యకు తోడువినయములేదు. వివేకమసలేలేదు. అదికన్నా గ్రామమైనను విద్యాధికులులేని కారణమున "నిరస్త పాదపేదేశే ఏరండోపి ద్రుమాయతే" (చెట్లులేనిస్థలమునందాముదముచెట్టే మహావృక్షము) అనునట్లు గ్రామస్థులందఱకు అయ్యగారుపూజ్యులు. ప్రతిదినముదయము కాలోచితకృత్యముల నెరవేర్చి, కాషాయవసనధారియై కింకిణీకలితదండపాణియై, త్రిఘంటాధృతసవ్యజానుడై, త్రిపుండ్రభస్మశోభితఫాలభాగుడై, కంఠభాగ సమాకలితరుద్రాక్షమాలావిభూషితుడై, ముఖమునుండి వెడలు ధూమచ్ఛద (హోమధూమము) చే ఆహితాగ్నినిగా భావింపబడుచు "భవతి భిక్షాం దేహి" యని భక్తులపాలిటి పరమశివమూర్తివలె గ్రామపరిభ్రమణమొనర్చి తద్ద్వారాలభించు వస్తువితతిచే సుఖముగా కాలక్షేపమొనర్చుచుండెను. అతిథులెవరేని మఠాలమునకేతెంచిన, ఆదరణసత్కారము మాత్రములేదనియే చెప్పవచ్చును.

కల్యాణమూర్తిగారికిపుడు ఏబదివత్సరములు. అన్నపూర్ణ ౪౦ యేండ్లప్రాయము. వీరికి సంతానమునకు లోటులేదు; అతని సంతానములో కడగొట్టుబాలిక శ్యామల. చామనచాయ. విశాలనయనములు. భృంగములధిక్కరించు నెరికురులు. సంపెంగసుమసమనాసిక. వెడదయగు ఫాలము. విద్రుమాధరి. శ్రీకారములబోలు కర్ణయుగళి. మన్మథునిచాపముబోలు కనుబొమలు. శృంగారమునందు మూర్తీభవించినరతియో! లేక మన్మథునిచేతిశుకమో యనవిరాజిల్లుచుండెను. ఆ కన్య పదునొకండు శరత్కాలముల జూచియుండుటను పరిణయయోగ్యదశ ప్రాప్తించినను కల్యాణముగాలేదు. కారణము దురూహ్యము. (శారదాగారి శాసనమునకనుకూలురై ౧౪ వర్షములకు వివాహమొనరించునేమోయని భావించినను, అది నైజాం ప్రాంతము. అచటి శాసనప్రతిబంధకమేమియులేదు) "అష్టవర్షా భవేత్కన్యా నవవర్షా తు రోహిణీ! దశవర్షా భవేద్గౌరి అత ఊర్ధ్వం రజస్వలా" యను శాస్త్రమున ననుసరించి బాలికకిదివరకెన్నియో సంబంధములు వచ్చినవి. అయినను అయ్యగారికే సంబంధమును మనస్సునకు సమాధానముగాలేదు. విద్యావంతుని మాతాపితలడిగిన, మాకుమార్తెకు ఆభరణములధికముగా బెట్టవలయునని పలుకును. ధనవంతుడెవడేని వివాహమాడదలచినవరునికి విద్యరాదనిసాకుచెప్పును. ధనవిద్యాకులశ్రీయుతుడెవడేని గోచరించి పృచ్ఛ మొనరించినపుడు వరుడుకురూపియనియు అంగవికలుడనియు నిందగలిగించును. ఎట్టులైననేమి ఎవరిసంబంధములును నచ్చలేదు, వరుసగా నాల్గుసంవత్సరములనుండివచ్చు బంధువులిపుడు రాకడ తగ్గినట్లుతోచుచుండెను. కన్యయందలిగారాబమువలననో, లేకమఱేదేని కారణమువలననో, కన్యకల్యాణమునకు కృతయత్నుడుకాలేదు.

ఒకానొకదివసము శ్యామలపొరుగింట తన తోడిబాలికలతో గుజ్జనగూళ్లు మున్నగునాటలచే ప్రొద్దుబుచ్చుచుండెను. మన శ్యామలమాత అన్నపూర్ణ గృహమున వంటపనులయందు నిమగ్నురాలయ్యెను. అయ్యగారు గ్రామమున భిక్షాటనమునకేగెను. పొరుగింటి శివలింగమ్మయను గృహిణి తన భర్త యగు వీరభద్రప్పతో నీక్రింది విధముగా సంభాషణకుపక్రమించెను. భార్య: మన చిట్టిరాజమణికి ౮ వయేటనే వివాహమొనర్చితిమి. కాని, మన కల్యాణప్పగారి కుమార్తె శ్యామలకు ౧౧ సంవత్సరముల ప్రాయమున్నను వివాహమొనరింపడు. అతనికి ద్రవ్యలోపముండి చేయడా! లేక యుక్తవరుడే మన ప్రాంతము లభింపకనా!

భర్త: అవును. నేనన్నియోపర్యాయములీవిషయమై అయ్యగారితో సందర్భానుసారముగ చెప్పితిని కానిఅతడు యేలనో మౌనముద్రధరించును. ధనలోపమందువా! కాదు అతడు రుణబాధలేక తనంతటతాను సుఖజీవనుడైయున్నాడు. వరుడా, మన యెదుటనే నాలుగుసంవత్సరములనుండి కనీసము శతసంఖ్యసంబంధములు రావచ్చును. అతనియిచ్ఛయేమైయున్నదో దేవునికెఱుక. ఆడుబిడ్డ కనుకూలపతి నన్వేషించి వివాహమునకు గడంగుట మాతాపితలకుభయులకు విధియే. కాని కల్యాణప్పగారు కార్యసాధకులేల బూనరో? చిట్టచివరకు రజస్వలగునను భీతిచేయో లేక వృద్ధునకో యంటగట్టి పాపము శ్యామల జీవితమును యడవిగాచిన వెన్నెలరీతిగా వింపదలచిరేమో? భర్త:—ఆ! ఎంత మాటబలికితివి. అయ్యగారంత తెలివి మాలిన వివాహమునకు పూనియుందురని నాతలపు. బాల్యవివాహములవలన బాలారిష్టములు గల్గునని భీతిచే కాబోలు యింతవరకు కూరకుండిరి. ఇపుడవశ్యము వివాహమునకు యత్నించును.

గృహిణి:— పురుషులు ఎంతవరకైనను వారిమాటనుసాగింపబూనెదరు అది తెలివిమాలినదైననేమి తెలివిగలదైననేమి ? ఇంతవరకు వివాహమొనరింపకుండుట పరిహాసాస్పదము

భర్త:—ఇతరులవ్యవహారమునకు వృథావాగ్వాదము మనకేల? కీర్త్యపకీర్తులు తలిదండ్రులవి. అయినను మనము వారిని హెచ్చరించుట ధర్మము. అంతలో శ్యామలనన్వేషించుచు యన్నపూర్ణ వీరభద్రప్పగారి యింటికేతెంచి తనకూతునుగాంచి, "నీవింకనుపసికూనవా! ఇల్లిల్లుదిరుగుచుండిన యుపకర్తి రాదా. లే. త్వరగానడువుము" అని యనుచు గద్దించిపలికెను. శివలింగమ్మ ఇంటిలోపలినుండియే "అన్నపూర్ణమ్మగారూ! లోనికి రానేరారు. వచ్చినపుడెల్ల యేదో గృహచ్ఛిద్రమగువిషయమున కోపపూరితురాలవై యుందువు. రమ్ము, యించుక సేపువిశ్రమింపుము. ఇదివరకు మావారితో మీకన్యవివాహప్రశంసయే సంభాషణ జరుగుచుండెను. ఇంక శ్యామలవివాహ మెప్పుడుచేసెదరమ్మా? అని యడిగెను.

అన్నపూర్ణ:— (నిట్టూర్పువిడిచి) "శివలింగమ్మా! నాచేతిలో నేమున్నది! మావారు యెపుడుచేసెదరో యేమో! నిక్కముగ నిట్టిసంబంధము లెన్నియో వచ్చినవి. ప్రయోజనమేమి? నేనుమావారికి జనాపవాదసంభవించును. వివాహముత్వరగా చేయుడని పోరినిల్లుగట్టి చెప్పినను వారిమాటవారికే. నేనుమాత్రము నొక్కిచెప్పకున్న చాలప్రమాదము సంభవించును" అని పలుకుచు కూతును వెంటనిడుకొని గృహోన్ముఖురాలైనది. భర్తరాకకై యెదురుచూచుచుండగా కల్యాణయ్యగారు గ్రామపర్యటనగావించివచ్చి, పాదప్రక్షాళన మొనర్చుకొని, ధాన్యమును పిండిమున్నగువస్తువుల వేర్వేరెబుట్టలయందిడుచు, తనపని ముగిసినతర్వాత స్నానాదిక మొనర్చి, శివపూజగావించినపిదప, భోజనమొనర్చి తాంబూలచర్వణ మొనర్చుచు, సుఖోపవిష్టుడైయున్నతరి సతియిల్లాలు సాశ్రునయనయై, భర్తతో మనవిగావించెను. "నాథా నేటిదినము మధ్యాహ్నము తటస్థించినవిషయము నామనస్సునకు చాలాబాధకల్గించినది. మీరెంతవరకు శ్యామలవివాహవిషయమై యుపేక్షగావించెదరు? జనాపవాదవలననాహృదయము సంతప్తమగుచున్న" దనుచు సర్వము నెఱిగించెను ... కల్యాణప్పగారు "పశ! నీవేలగుందెదవు? నేనూరకుంటినా? వచ్చినసంబంధములన్ని మనకయోగ్యములగుటచే వదలితినిగాని, వేరుగాదు. ఈసంవత్సరమే యోగ్యుడగువరుని వెదకి మన చిట్టితల్లి శ్యామలకల్యాణమతివైభవముగా జరిపెద"నని నుడివి నాడువచ్చుముదిశకు పయనమయ్యెను.

రమణాపురము సామాన్యగ్రామము. అచట మహాదేవయ్యగారు తురీయాశ్రమస్వీకృతులు. షష్టిపూర్త్యుత్సవము జరిగినది. ఫలితకేశులు. కృశాంగులు. సన్యాసాశ్రమనామకార్థమే. అనేకయువతీజనమానధనాపహారులై ప్రస్తుతమొకశూద్రయువతితో కాలముగడుపుచుండెను. మఠమునకు విస్తారమగునాదాయముగలదు. అయ్యగారు తనజీవితకాలమునందార్జించినధనము పారము. అతనికిబంధువులెవరునులేరు. తనయావదాస్తికధికారులెవరగుదురనుచింతయునావరించి, తన సన్యాసాశ్రమమును వేరొకబాలునకొప్పగించి తానుయుక్తవయస్సుగలిగినకన్యను వివాహమొనరించుకొన సంకల్పించెను. దైవికముగా మనవరాన్వేషియగు కల్యాణయ్యగారు తిరిగితిరిగి వేసటజెంది యెక్కడనుతగినవరునిగానక స్వామిగారిమఠమున ప్రవేశించిరి. మహాదేవస్వామి యతిథికి సత్కారమొనరించి, వారియోగక్షేమములవిచారించి శివలింగార్చనముజరిగినతదనంతరము తమగమనచరిత్రలను పరస్పరము జెప్పికొని సంతుష్టహృదయులై పరమేశ్వరుడు మంచిఘటన గల్గించెనని యీ విధముగా ప్రసంగించుకొనిరి. మహాదేవయ్య తమకుమార్తెయగు శ్యామలనాకొసగవలెనని యపరిమితములైన రత్నఖచితస్వర్ణాభరణముల ధరింపజేతును. మఱియుమీరు నిరుపేదలుగానగపడుచున్నారు. కావున రెండువేలరూప్యముల నొసగెదను; వివాహమునకు అగువ్యయములన్నిటిని నేనేభరింతును. శివునికటాక్షమువలన నాకొకపుత్రుడుదయించిన నాయాస్తికంతటికి నధికారియగును. కావున మమాభీష్టమును తెలియజేయు"డని పలికెను. కల్యాణ" సిరిరా మోకాలొడ్డువారుగలరా! నాకూతురు అదృష్టశాలిగావున్నది తమకీబుద్ధిగల్గినది; శుభస్యశీఘ్రమను పెద్దలవాక్యములప్రకారము నేటిరాత్రిగడచి, వి, ప్రత్యూషకాలమున ప్రయాణము సాగించి [illegible]

జాబులు

సనాతన వర్ణాశ్రమ ధర్మోద్ధారక సభ

(ఒక సనాతనుడు)

ఖమ్మములో జరిగిన తృతీయాంధ్రమహాసభకు పూర్వమే అచ్చటి సనాతనధర్మావలంబులు ఈసభను ౧౩ వై ౧౩౪౪ ఫసలినాడు స్థాపించినసభా నియమములు చదివినవారికి ఎంతో ఆనందము కలిగినది. అట్టివారిలో నేనొకడను.

బ్రిటిషుహిందూదేశములో సనాతనోద్యమము బాగుగా వ్యాపించినది. పూర్వాచారపరాయణులు సాధారణముగా సబ్బులనియు నిస్సారముగనుందురనియు వాడుక. అట్లుకాక సనాతన్యమువారు కార్యశూరత చూపినందుకు ఈ రాష్ట్రములోనున్న సనాతన మతావలంబులందరు కృతజ్ఞులైయుండవలయును.

సనాతనమతము నేటిదికాదు. యుగములనుండి అవిచ్ఛిన్నముగా సాగుచువచ్చిన మహోత్తమమగుమతము. గడచిన వేల సంవత్సరముల కాలములో దీనివినిర్మూలము చేయ ప్రయత్నములు సంస్థాపించుటవలనను, మతాంతరులవలనను ఎన్నిమోసాలు జరిగినవి. కాని తాత్కాలికముగ అపాయము కనిపించినను ఈయుత్తమ మతము మరలసుస్థిరముగ నిలువబడి, పురాతన నాగరికతను నేటికిని కాపాడియున్నది. ఇట్లే కాపాడగలదు.

యీసంస్థను స్థాపించినవారిలో ముఖ్యులు ఇటికాల వేంకటరాజేశ్వరరావుగారును జమలాపురపు వేంకటేశ్వరరావుగారును అయినట్లు నియమావళిచదివినవారికి గోచరించుచున్నది. వీరికితోడ్పడిన ఇతరమహాశయులలో కలుకల వేంకటరాజారామగారు పెండ్యాల శేషాద్రిశాస్త్రిగారు, సాతెప్ప నరసింహశాస్త్రిగారు పరచ్ఛ శీనివాసరావుగారును ఇతరులను ఎందరోకలరని తెలియుచున్నది. స్థానికులలో ప్రముఖులగువారు ఇట్టికార్యమునకు పూనుకొనుటవలన యీయుద్యమము జయప్రదముగా నెరవేరునని నమ్మకముకలదు.

గొప్పకార్యములు తలపెట్టుటయుంచిదే కాని దానినిలుపవలసిన భారముకలదు. యీయుద్యమమును మనరాష్ట్రములో నిలుపవలయుననినచో, మంచిప్రచారము కావలయును. ఒకవారపత్రిక దీనికై ఆరంభించుటచాల అవసరము. ఖమ్మముమెట్టు ప్రధానస్థలముగ కనుక ఇచ్చటముద్రణాలయమును పత్రికను స్థాపించినమంచిది.

మనరాజ్యమున ఒకటేతెలుగుపత్రిక యున్నది. ప్రస్తుతము దీనిలో ఉద్యమసంబంధమైన వార్తలువేయుచు, స్వంతపత్రికకు యత్నములుచేయవలయును. ఖమ్మముసంఘమునకు శాఖాసంఘములు ఆంధ్రజిల్లాలలో స్థాపించవలయును. కరపత్రములు విరివిగాప్రకటించి ఉచితముగనో స్వల్ప మూల్యముననో చదువుకొనినవారికందరకిని అందునట్లు చేయవలయును. జీతముపైనగాని, గౌరవవిధముగాగాని యొకప్రచారకుని నియమించి ప్రచారము చేయించవలయును. ఈనియమావళిని బాగుగా వ్యాపింపజేయవలెను.

దుర్బలమగుచున్న సనాతనధర్మమునకు నూతనశక్తి ప్రసాదించుటకై యొకమహాసభ సమావేశముచేయుట చాలఉపయోగకరము. ఖమ్మముమెట్టు వైశ్యులస్థలము. వైశ్యసోదరులు సనాతన ధర్మమునందు చాల అభిమానముకలవారు. కనుక వారి అదరాభిమానములతో సభగొనినచో చాలలాభప్రదముగ నుండగలదు. సనాతనధర్మమునకు జయముకలుగు గాక!

మెదక్కు జిల్లా రాక

మెదకుజిల్లాకనుండదని చాలాసంవత్సరాలనుండి ప్రకారం, అది కెసంవత్సర ఉండిపెక్కు, వైఫుదకు ఈసంవత్సరము బజారులలో తప్పకుండాఅవుతుందని గట్టిపుకార బయలుదేరింది. పెద్దయుద్యోగస్థులుకూడ జిల్లనవుతుందనినమ్మియుండిరి. అర్ధరికీఆదేలక, కానిచూస్తుంటేగా అజారు వైఖవాహకాలు చాలిపోయినవి. ఇప్పటికిఅందరికిదాదాపు నిరాశజనించింది. ఇంతి శ్వరకస్తూరిదారన్నట్లు పాపము! మెదకుకుతోకలుమాత్రం చాలాపెద్ద పెద్దవియున్నాయి. „మాట మెదకు" జిల్లా మెదక్కు పేరుకుమెదకు, దర్జాఅనుభవించేవి.

హైదాబాదు, సంగారెడ్డిలు

జిల్లావిషయంగమనించండి. సంగారెడ్డి జిల్లామధ్యమునలేదు. సిద్దిపేటనుండి సంగారెడ్డిఎంతదూరమో గమనించండి: ఇప్పుడుఎల్లారెడ్డితాలూకకూడ ఇందుచేర్చబడియున్నది. కొత్తనతాలూకాలమధ్య మున్నట్టి మెదకుకుజిల్లావచ్చుట సమంజసము. అదియునుగాక ఎంతవరకైతేజిల్లారాదో మెదకు అభివృద్ధి వచ్చుటకలగానివార్త. జిల్లాకొరకే మెదకు యిట్టిపాట్లుపడుచుంటె „సుబాను" మెదకు స్వప్నముండైనను తలంపజాలదు. సర్వవిధముల హక్కులుగల్గియున్న మెదకుజిల్లాను ప్రసాదించుట ప్రభుత్వధర్మమైయున్నది.

ఒక మెదకుజిల్లా అభిలాషి

జిల్లాల వార్తలు

బాలికల ఉన్నతపాఠశాల హైదరాబాదు

"మాతృభారతి" విరాళములు

గత నెలవసూళ్లు	౨౨౦_౫_౮
౧. ఒక మిత్రుడు	౧_౦_౦
౨. శ్రీమతి వీరరాఘవమ్మగారు	౨_౦_౦
౩. శ్రీయుత రంగనాథరావుగారు	౨_౦_౦
౪. ,, డాక్టరు పి. వి. రమణయ్యగారు	౧౦_౦_౦
౫. ,, వారణాసి వేంకటసుబ్బారావుగారు	౫_౦_౦
గత నెలలో వసూలు	౯_౦_౦
మొత్తము	౨౯_౦_౦

౨. కొన్ని రెన్యు వాగ్దానముల వసూళ్లు

౧. శ్రీయుంమముల రామచంద్రరావుగారు	౧౦_౦_౦
౨. శ్రీ జీడికంటి రామరావుగారు	౧౫_౦_౦
౩. శ్రీమతి అ. రుక్మిణమ్మగారు	౨_౦_౦
౪. శ్రీవాసుదేవ మొదల్యారుగారు	౧౦_౦_౦
౫. ఒక హరిజనుడు	౧_౦_౦
౬. శ్రీ ఎస్. రామస్వామిగారు	౫_౦_౦
౭. శ్రీ రాఘవాచారిగారు	౫_౦_౦
౮. శ్రీమతి సీతమ్మగారు (సికింద్రాబాదు)	౫_౦_౦
మొత్తము వసూలు	[illegible]

౩. ఇతర విరాళములు

శ్రీ రామచంద్రరావుగారు టంగరు	౫_౦_౦

౪. దానములు	వసూలు
శ్రీ మా, హనుమంతరావుగారు	గ్రంథములు
శ్రీ బొజ్జం నరసింహులుగారు	,,
డాక్టరు పి. వి. రమణయ్యగారు	ఒక మేజాబల్ల
శ్రీ ఆదిమూలం పర్వతాలమల్లయ్యగారు	ఒక అద్దము బల్ల
వాగ్గత్తము	ఒక అల్మారీ
మిత్రమండలి [ఫ్రెండ్స్ యూనియన్] ౮	గ్రంథములు

దాతలకందరకు కృతజ్ఞతా వందనముల నర్పించుచున్నాము

మా. హనుమంతరావు
బూర్గుల రామకృష్ణారావు
కార్యదర్శులు

మహారాజ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు హైకోర్టువకీలుగారిచే నూతనముగ నియ్యబడిన పుస్తకములు ౪౨.

శ్రీయుతులు బొజ్జం నరసింహులుగారిచే యివ్వబడిన ౩౮

శ్రీ శ్రీ శ్రీ జటప్రోలు కుమార రాజాబహద్దర్ వారి వేట

స్వీయరాజధాని పరిసరారణ్యప్రదేశమున, ఈ యిస్పందర్ ౧౩ బుధవారము మధ్యాహ్నము శ్రీకుమారరాజావారు ౬ ౩—౧౦ అం యెత్తు ౭ ౯—౪ అం పొడవుగల నాల్గు వ్యాఘ్రరాజమును ౧౮ యిస్పందర్ శనివారము ౩ చిఱుతపులులను (రెంటిని ఒకపరవలోను ఒకదానిని మరొకపరవలోను) సంహరించి, తమమృగయాఖేలనమందలి నైపుణ్యమును ప్రదర్శించిరి. స్వీయప్రజామండలి మహానందార్ణవమున నోలలాడిరి. ప్రకృతము జరుగుచున్న శ్రీవేంకటప్రహ్మోత్సవదినములలో యేతన్మృగకళేబరముల నూరేగింపించి, నానాదిగాగత ప్రజాలోకమునకు నేత్రపేయమొనర్చి సర్వజనస్తుత పాత్రులైరి.

దినదిన ప్రవర్ధమానమగుచుండు నవయౌవనప్రాయము ప్రాయమునకుదగిన రూపురేఖావిలాసములు, బుద్ధివైశద్యము, భాషావైదుష్యము మాతృశ్రీగారియెడ భక్తిప్రపత్తులు, పెద్దలయెడ గౌరవము, పరిజనముయెడ దాక్షిణ్యము, యెన్నిటికి మించిన సాహసౌదార్యములు, వేయేల సకలసద్గుణములు యేకముఖమున మూర్తీభవించి, నిజరాష్ట్ర ప్రజాభాగ్య విభవముల నిచ్చిప్రోచుటకు శ్రీశుని ప్రార్థించుచున్నాను

కొల్లాపూర్. }
తా॥ ౧౭-౪-౧౩౪౪, } పురవాసి

హత్య

(ఒక విలేఖరి)

అందోలు తాలూకాలో చేరిన శంకరంపేటలో పుష్య బ॥ ౫ గురువారం ౨౩ యిస్పందార్ ౧౩౪౪ నాడు పగలు ౧ గంట అందాజకు అంగడిబాజారులో ఒకడు ౨౦ సంవత్సరముల వయస్సుగలవానిని నూర్గమంది వుండగనే తుపాకితో నుకొట్టి పారిపోయెను అతనిని దొరకలేదు ఫలానివాడు అని తెలియలేదు పోలీసు సర్కల్ అమీనుయిక్కడనే వుండిరి వారువచ్చిచూచి పంచనామ చేసుకున్నారు దెబ్బతాకి నమనిషి ౧౫ నిముషములకు చనిపోయినాడు

దేశీయ వైద్యులు.

ఒక విలేఖరి

రామరాను దేశీయ వైద్యము అడుగంటుచుండా, అందు ఆరితేరిన ప్రముఖులు, ఆయుర్వేదము, యునాని, ఆల్బ్, హోమియోపతి, ఏట్టి స్థానము విద్యుచ్ఛక్తితో నడిపించు సాధనములు [అల్ట్రా వయిలెట్ రేస్] మున్నగువాటిని ముందుకుదెచ్చి వాటిసాధనములను వివరించుతూ యుండుట చూచువారల నమ్మకము మొదలంట బోలేదని గ్రహింపవచ్చును, అందులకు నిదర్శనముగ భిషగ్వరులు వైద్యశాస్త్రాలను చెలిచి అందులను తగిన వారలను చేర్చి, కవినము నాలుగేండ్లు తర్ఫియతుచేసి, మానవశాస్త్రము అనాటమీ శాస్త్రము సర్జరీ మున్నగునవి వారి వారి స్వభాషలయందు చెప్పుతు తయారుచేయుటచాడ, ఎండిన పైరుకువర్షముతో డైన రీతిగా, అడుగంటునను దేశీయ వైద్యమునకు, పునర్జన్మము గా గావచ్చును

గుంటూరునందు ఆగస్టుమాసము ౧౯౩౪ సం॥ వైద్యమహాజన సభయును, డిసెంబరు ౧౯౩౪ సం॥ ౨౭, ౨౮ తేది వరకు ఎలమంచిలిలో జరిగిన మహాసభయును, గవర్నమెంటువారి యంగీకారముతో నెజరుగుట వైద్యప్రదీక్ష ౧౯౩౫ జనవరి మాసప్రతికను ఎల్లరును జూచవలసినది. ప్రొఫెసరు డి. రంగాచార్యులువారు గుంటూరు కౌపురసులు ఈ ఆల్ ఇండియా ఆయుర్వేదిక్ డాక్టర్సులీగు తరపున ప్రెసిడెంటుగ పనిచేయుచున్నారు, ఈ లీగులో చరగోను వారికి పదివేండ్లకు పైన యనుభవమండి తీరవలయును

ఇట్టివారు హైదరాబాదు, దక్కను రాజ్యమంతటను, రమారమిమూడువేల నుండి నాలుగువేల వరకు యున్నారను నమ్మకముగలదు, నేనుగుంటూరు వైద్యసభకు వెళ్లినప్పుడు పలుస్థలములనుండి వైద్యవేత్తలు వచ్చి యుండిరి, డిసెంబరు మాసమున జరిగిన కాన్ఫరెన్సుకు అంతకు మూడంతలు వచ్చినట్లు దెలియుటచే ఈ వైద్యగణము, శుక్లపక్ష చంద్రునివలె దినదినము పెరివృద్ధి యగుచున్నదనుటకు సందియములేదు, హైదరాబాదులో కూడా దీనినెరగిన వైద్యులింగలేరుచున్నారు, వరంగల్లులోని వైద్యశాఖవారు కడువిపులతతో పని జేయుట మిగులానందకరము. నేను జాచినంత వరకు కొన్ని కొన్ని సర్టిఫికేట్లు, బిరుదులు సంపాదించినవారు, తృప్తిజెంది యూరకుండక, ప్రభుత్వము వారి అనుజ్ఞప్రకారము తిన్నని మార్గ మవలంబించి, ముందురాబోవు చిక్కులు అబానుండి తప్పించుకొని, భయములేక నమ్మకమైన వైద్యశాఖలో జేరుదురను మిత్రభావమును వెల్లడించుచున్నాను కొందరు సలహాలను పోచుటకుగాను జనము ఇందుకై ఆయుర్వేద సమ్మేళనము హైదరాబాదు నందు త్వరగా కూడుట మంచిది.

౨ వ పేజీ తరువాయి

మలను తామెదర్శింపు,, డని ప్రత్యుత్తరమొసగెను. తర్వాతికాలొవు జామాతతో. శకటారూఢులై స్వగ్రామమునుచేరిరి. కన్యావరులు పరస్పర సందర్శన గావించుకొనిరి. శ్యామలపెడమొగము బెట్టి, తనయసమ్మతిని ప్రకటించెను. అన్నపూర్ణయ" (కాశీకివెళ్లికొంగమలము) దెచ్చె. నన్నట్లు అతిప్రయాసముతో తనభర్తతన చిట్టితురునకొక వృద్ధవానరమును గొనివచ్చెనని విచారపూరితమై గృహమునకే తెంచినయతని కెట్లో ఆదరసత్కారములుగావించెను. నాటిరాత్రిమహాదేవయ్య శయనించినపిదప అంతరంగికసభ జరిగినది. అందుశ్యామలను యపరిమిత హేమభూషణయాశచేతను, అన్నపూర్ణకు రెండువేల రూపాయల మూటనుజూపియు సంతుష్టలగావించి నాటి శయిగడపిరి

కల్యాణప్పగారు ఉదయముకాలో చితక్రత్యము లదీర్చుకొని, వేదమూర్తులగు కార్తాంతికుల బిలిపించి, పంచకూటములు మొదలగు వానిసడిగిరి. వారుయించుక సందేహము గాజెప్పిన [illegible] మహాదేవయ్యగారు పలికిరి ఒకినొకశుభ ముహూర్తమున మహాదేవ శ్యామలా కల్యాణ మతివైభవముగా జరిగినది.

వివాహముజరగిన యనతికాలమున శ్యామలపుష్పవతియైనది. ప్రథమరజో దర్శనవార్త స్వామిగారిచెవులకు విందైనది. నిర్ణీత దివసములయనంతరము యొకశుభముహూర్తమున నిషేధకర్మజరిగినది. దంపతులు తమస్వగ్రామమగు రమణాపురముంజేరి స్వగృహమున వసించిరి. భోజనవసనభూషణ సౌకర్యములన్నియుగలవు. కాని శ్యామల యేలకోవిచార కలితహృదయైయుండెడిది. ,, (స్త్రీణాంద్వి గుణమాహారం, బుద్ధిశ్చాపి చతుర్గుణం, సాహసంషడ్గుణంచైవ, కామోష్టగుణముచ్యతే),, యనినీతిశాస్త్రకారుడు వ్రాసినవిషయమన్వర్థమై యుండెను. పురుషులకంటె స్త్రీలకు కామమెనిమిది రెట్లుహెచ్చుగదా! అందుభర్తయేకాటికికాళ్లు చాచినవృద్ధుడు. అతనితోసుఖానిభవముగగన కుసుమము. ఇంద్రియపటుత్వముక్షీణించి, రక్తపుష్టితగ్గి శల్యశర్మ వశిష్టుడై, యనవరత. శివధ్యానరతుడగు మహా దేవయ్యగారేడ, నవోఢయై, నవకుసుమకోమలాంగియై, సౌందర్యరాశియై అవయవస్ఫూర్తిగల్గిన శ్యామలకు యెంతయంతరమో పాఠకుమహాశయులే యూహింత్రుగాక. ఇరుగుపొరుగుండు సమవయస్కలగు వనితారత్నములు తమయుక్తవయస్కులగు పతులతోశంబరారి లీలావిలాసముల దుష్టిజెందిన సంగతులవినుచు, తనకాభాగ్యము సర్వేశ్వరుడొసగనందుకు చింతింపుచు తనతండ్రి ధనాశాపీడితుడై నరమాంస విక్రేతయైనందుకు మనంబెరియహాహాయనుచు శోకభారమున్రకుంగి. చిక్కినాల్గవత్సరములు ఎట్లోకాలముగడిపెను. అయినదాంపత్యసుఖముననుభవింపక కేవల బ్రహ్మచారిగా భర్తశుశ్రూషగా వింపుచు, తుదకుభర్త సెలవుగొనితలిదండ్రుల జామతలపుతో మునుపుసుజేరవచ్చెను. భర్తృగృహ నుండివెడలిన దాదివీథివీథి ద్రిమ్మరుట కారంభించెను

,,మన్మాదులు వనములందంబు పర్ణాశనులైయుండి,కదాచిత్ స్త్రీముఖకములముగాంచిన వాడనేమోహపరవశులైనవుడు ప్రపంచమందలి మానవులు శ్యాల్యన్నస ఘృతపయోదధియుత భోక్తలైమోహమేలేక యుందురనిన వింధ్యపర్వతము సముద్రమున తేలియాడినట్లు ఇపుడుశ్యామల స్వతంత్రురాలైనది. మోహాగ్ని మనస్సును ప్రజ్వరిల్ల జేసినది ఏమైనగానిమ్ము. పరపురుషసంగమాపేక్షజనించియొక. యువకుని సౌందర్యమునకు భ్రమించినది అపుడేయజ్ఞానమునుధిఃకరించి జ్ఞానము తేజితమై "ఆ. యేమిచేయుచున్నావు ? నీవొకని సాధ్వివై, అట్టిశరీరమునింకొకనివశ మొనర్చుట ధర్మమా?అజ్ఞానమున నాజీవితమువృద్ధునివశమొనర్చినతండ్రిలోపముకాని నేనేమిచేయుదును మోహముభరింపలేనుగదా!" జ్ఞానము- "నీవునీజీవితమునంత పాతివ్రత్యమహిమచేపవిత్రవంతమునొనర్పజాలవా? నీభర్తయెంతటివృద్ధుడైనను, రోగియైనను, యతనిపరిచర్యయే నీకు పరమావధిగదా" ఈవిధమున జ్ఞానమునకుజయ మలభించినది. ఆమరునాడే రమణాపురమునుండి మహాదేవయ్యగారు లింగైక్యముజెందిన వార్తవచ్చినది. తలిదండ్రులు తనకూతుభావిజీవితమునకు తామే కారకులమని దింతించిరి. అయిన ధనమున్నదనియామెకుపిశ్వాసముగలిగిం పజూచిరి కాని శ్యామలకెట్టిదోచకయొక యుత్తరముగ్వ్రాసి తనశయ్యయందుంచి యొకకూపమునబడి యసువులబాసినది- అహా ! ఎంతవిచారకరము! ఉత్తరమందలియభిప్రాయమిది— ఓతండ్రీ నన్నుధనాశచే యొకవృద్ధునికంటగట్టితివి- నశ్వమైనధనమున కాశపడి శాశ్వతమగుయశముగోరినా ప్రాణములవదలుచున్నాను- ఇకముందిట్టివృద్ధులకు బాలికలనిచ్చెడువారలకు ప్రపంచమునందు నాజీవితమాదర్శమగుగాక !

—

పబ్లిక్ బావికి కోరబడినచోటు దుకాణమునకే పోవుట

అవ్వల్ తాలుకుదారుగారికి విజ్ఞాపనపెట్టుట

(విలేఖరి)

[illegible]పేట ౧౩-౮-౧౯౪౪

ఇక్కడ [illegible] వేణుగోపాలస్వామి మంటప ప్రాకారమునకు పడమటిదిశన తామిరాతుకొత్తపక్కన. సుమారు ౩౦ గజముల విశాలమగు. అక్కడ కొన్ని గొండ్లవారియిండ్లకు వాకిలిగనుండి కొన్నివీధులకు పెట్టుటకు మార్గముగానున్నది తాలూకాగ్రామమగుటచే చుట్టుపట్లనుంచి వచ్చు ప్రయాణీకుల బండిగాని, కూరగాయలమ్మువారుగాని విచ్చలవిడిగ నిలుచుటకు అవకాశముండెను. అందుకతోడు యీవాడలోని కొత్తరస్తుడగు మల్లయ్యకుమారు [illegible] చుట్టుపట్లయిక్కడివారినుండి కొంతచందా ప్రోగుచేసి, లోకల్బోర్డునుండి యాజ్ఞపొంది, యచ్చటనొక బావి త్రవ్వించియుండెను! మున్ముందు ఆబావిచుట్టు యిటుకలతో పేర్చింపుటమేగాక బావివద్ద పశువులు నీళ్లుత్రాగుటకై యిటకేసున్నయుంటలో పెద్దతొట్టికట్టించుటకు సంకల్పించియుండెను. ఇంతలో తహశీలు పుష్పమాద్వారం యగు గులాంహుసేన్ యనునతడు అసలమువ దుకాణము కట్టుకొనుటకు లోకల్బోర్డు దరఖాస్తుయిచ్చెనట. యింతకుపూర్వమున్నయో దరఖాస్తులు యిట్టే కొందరు యిచ్చినప్పుడు చుట్టుపక్కలవారి వృజగవల్ల నిలచిపోయినవి, ప్రస్తుతము ప్రస్తుతి దరఖాస్తుపయిన యిస్తిహార్ యివ్వబడి అంటించవలసియుండెను, కాని అట్లుజరుగక కేవలము ప[illegible] వ్రాసి రెండవదిఅంటించబడినట్లు దానిపై వ్రాసి యనుకూలుర సంతకములు గైకొనియుండెను. ఎట్లో దరఖాస్తుయిచ్చినసంగతి మల్లయ్య తెలిసికొని పనులకు ఉపయోగకరముగనున్న యీస్థలము దుకాణమునకు అనుజ్ఞయివ్వరాదనియు, అచ్చట అతనికేవిధమయిన హక్కులేదనియు యభ్యంతరపు దరఖాస్తుయిచ్చెను. అందుకు మీరుమజిలిసుకాను పరిశీలించి విచారించెదమనిచెప్పి గులాంహుసేన్ను వ్రాతముకట్టుకొనుట కొజ్ఞయిచ్చిరట. అంతటపని మొదలయ్యెను. యీసంగతిచూచిమల్లయ్య సేగేవారుతో తనదరఖాస్తుపయిన యేమియభిప్రాయము మీరుమజ్లిసుగారు వ్రాసిరి వారనియుమగ నాకుతెలియదనిచెప్పెనట మల్లయ్య పనిని ఆటంకపరచబోగ గులాంహుసేన్ వెళ్లి పోలీసువారిని తీసుకవచ్చెను పోలీసువారు మల్లయ్యతో ఏకేమైన ఫిర్యాదున్న జాబితా వెంట చెయ్యికాని యిట్లాగొడవయించిన గొలుసుతగిలించి కొట్లోపెట్టుదును"మనిచెప్పివెళ్లిరి మరస్సూతు వ్రాతము అతివేగముగ జరుగసాగెను అంతటమల్లయ్య అవ్వలుతాలుకుదారుకి దరఖాస్తుపంపుకొనగావారు విచారణకై తహశీలుకు పంపిరి అందుమీదట మీరుమజలిసు త్రిహశీల్దారుగారు మల్లయ్యనుపిలిపించి జాగ్రతగావుండుమని చెప్పెనట అంతట మల్లయ్య జిలాకువెళ్లి అవ్వలుకచేరీలోవిచారించగా ,,గులాంహుసేనుకొకావుంచితేనే యిలువెంటతానేయపహరించవలెనని మల్లయ్య ప్రయత్నించుచున్నా"డని తహశీలువారు వ్రాసినట్లుతెలిసెనట. అవ్వల్ తాలుకుదారుగారు అచట లేనటుల తెలియుటచే లోకల్బోర్డు మొహతెమీంగారివద్దికిపోయి మొరపెట్టుకొనగా వారుచాలయాదరణతోవిని ,,మొదటయిచ్చినట్లు యిప్పుడును అవ్వలుతాలుకుదారుగారికి దరఖాస్తుయివ్వుట మంచిదని చెప్పి ముఖ్యమయినఘనుల వ్యయముతో టపాద్వారా దరఖాస్తుపంపుటయే చేయునది మేగాక యిట్టి పరోపకారవిషయమైతేయును ప్రోత్సహించెదనని సెలవిచ్చిరట.మరికొన్ని [illegible] మీదుదయమునుండి [illegible] పన్యాస [illegible] చూసేదనీ యున్నది.

౨. [illegible]

౩. పశుపరగణము:—[illegible] ఉన్న [illegible] తము, బత్తెములేక స్వంతవ్యవహారములలో తిరిగితేని వారికే అందువలన వారిలో కొందరు యీపనిని తమకువప్పగించినవారిలోని కొందరికే రెండుమూడుమాసముల జీతము యిచ్చి మాకేమ్రాయండి, మేము సంతకముపెట్టుదుమని యన్నారట పనిరానివారికి పనిచెప్పుట పందిరిగుంజలకు పనిచెప్పునట్లున్నది. ఎట్లైననేమి జైసవదలుచున్నది. పనిగూడా జరుగుచున్నది. ఇక మీదయినచో యింకొకరు నేరము. కనుక యేదోప్రహరీయ మాలోచించవలెను.

—

వరంగల్లుకు ప్రొవైస్ఛాన్సెలరు గారి రాక

కళాశాల విద్యార్థుల వినతిపత్రము

మెకంజీగారి ప్రత్యుత్తరము

ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ప్రొవైస్ఛాన్సెలరగు మెకంజీగారు గతడిసెంబరు ౧౩ తేది నాడు వరంగల్లు కళాశాలను చూచుటకై వచ్చియుండిరి. ఆసందర్భమునవారికి ఆకళాశాలవిద్యార్థులు సమర్పించినవినతిపత్రిములోని ముఖ్యభాగములిట యిచ్చుచున్నాము.—

వినతిపత్రములో మొదట మెకంజీగారు తమకెన్నియో [illegible] వరంగల్లు కళాశాలవిద్యార్థి సంఘము [illegible] కృతజ్ఞత తెలుపబడెను. పిమ్మట మెకంజీగారు ప్రొవైస్ఛాన్సెలర్ అధికారమును స్వీకరించగానే చేయుచున్న పనులవల్ల గొప్పలాభము కల్గుతుందనియు, వారినాయకత్వము క్రింద యీ సంస్థానమందు విద్యయుచితాభివృద్ధి గాంచగలదని విద్యార్థులకు దృఢమగు నమ్మకముకలదనియు తెలుపబడెను.

,,మాకళాశాలతరగతులు అవసరముల మెన చాలచిన్నకిరాయియింటిలో పెట్టబడినవన్నులు విచారకరము.

,,హాస్టలులో కళాశాలవిద్యార్థులతోనే ఉన్నతపాఠశాలవిద్యార్థులు చేర్చబడియున్నారు. [illegible] స్పష్టమే కనుక దానినిగూర్చి విశేషముగచెప్పవలసినఅవసరము లేదు

విద్యార్థిసంఘము [illegible] చందాలతో జీవించవలసివచ్చుచున్నది ఆచందాల మొత్తము చాలతక్కువయై, మూలధ

పరము లుకూడతీయుటలేదు మాకుయెట్టిసాహాయముకూడలేదు మే ము పుస్తకములు తెప్పించుకొనలేము మీయు యొక్క దీక్షైనను విద్యార్థులు అనపోయిచూడలేము యిందుయింతయు యింకువల్ల ననగా మాకుయిబ్బందిలేవంగల

మాకళాశాలమాగ జైనకబముంలు గా యితరకళాశాలల వానుపంపను ఉస్మానియా కళాశాల వ్యాగశైనకమిటీవా రుమావ్యాగశైనాను ౨ నపూర్వమైనవారినిగా అంగీకరించు నట్లు మీరు యిప్పింతు గాక!

ఈసంస్థ విశ్వవిద్యాలయమునుండి గ్రంథాలయమునకై ద్రవ్యసహాయము మేరాకని మాకు తెలియుచున్నది కావలసినపుస్తకములన్నియు కొనుటకు కావలసినంత ద్రవ్యమును మంజూరుచేయుటకు అనుగ్రహించవలసినదని మిమ్ములను వేడుచున్నాను

కల్లిమెంటరీకోర్సు అయినపిమ్మట ఎచ్ యస్ యల్ సి, విద్యార్థులు ఇతర కళాశాలలో చేరటకు అనర్హులైయుండ ఉస్మానియా మెట్రిక్యులేషనలో ఈదేవిధముగ ఉత్తీర్ణులైనవారు విశ్వవిద్యాలయములో ఒప్పుకొనబడుటలేదు ఈభేదమునకు కారణము మాకుగోచరించుటలేదు ఈవిషయమైమేము చర్చచేయుటకు వీలులేదు కారణమేమన ఆదిమాపనిగాదు అయిననుఇట్టి భేదమును తీసివేసి, కల్లిమెంటరీకోర్సు అయినతరువాత మెట్రిక్యులేషనులో కృతార్థులగువారినికూడ విశ్వవిద్యాలయములో చేర్చుకొనునట్లుచేయుటకే మిమ్ములను కోరుచున్నాము"

కరతాళధ్వనులతో వినతిపత్రిక సమర్పింపబడెను

మెకంజీ గారి జవాబు

విద్యార్థుల వినతిపత్రమునకు జవాబిచ్చుచు మెకంజీగారు విద్యార్థులు కోరిన అవసరములన్నియు తనకు తెలిసిన వనియు తాను అవిషయములను విశ్వవిద్యాలయమువారియొక్క కొన్ని ఉపయోగపెట్టగల వనియు కొన్నిలు వారు విచారించి సరియైన యేర్పాట్లు చేయగలరనియు చెప్పిరి

మెకంజీగారి ఉపన్యాసము

మెకంజీగారు కళాశాలలతనికీలయిన పిమ్మట ఉపన్యసించుచు, వరంగల్లుకు వచ్చుటవల్ల తనకు సంతోషమైనదనియు, భవనములో గాక యిక్కడక్కడ అనేక చిన్న యిండ్లలో నుండుటచే ఆబ్దుల్ అజీజుఖానుగారిపని చాలకఠినమైనది అయినను అజీజుఖాన్ గారు కళాశాలను బహుసామర్థ్యముతో నిర్వహించుచున్నారు కళాశాలయొక్క యింతెజాం చాలబాగున్నది ఈయింతెజాం బాగుండుటకు యితర యేకారణముకంటెకూడ విద్యార్థులసహకారము అత్యావశ్యకము ఈకళాశాల విద్యార్థులు తృప్తికరముగ తోడ్పడుటచే అజీజుఖాన్ గారిపని చాలసులువైనది

ప్రతివిద్యార్థియు స్వార్థముతో మాత్రము తృప్తిపడరాదు, వారుతాము ఉండుసంస్థయొక్క మేలును చూడవలెను వారతమతమవ్యక్తిగతాభివృద్ధికి మాత్రమేగాక సంస్థకు మంచి పేరువచ్చుటకు ప్రయత్నించవలెను వారియాప్రయత్నము కళాశాలలలో మాత్రమేగాక బయటకూడ సాగించవలెను వారు బయటనడచుకొనువిధమునుబట్టి వారిసంస్థకు మంచిపేరువచ్చుటయో చెడుపేరువచ్చుటయో జరుగుచుండును వారుచేయు పనులన్నిటిలో తాము జ్ఞానార్జనమాత్రమే చేయుటలేదనియు, యితరులయెడనెవ్విధముగ నడచుకొనవలెనో, బుజుత్వము సన్నగు గుణములను సహకారభావమును కూడ పెంపొందించుకొనుచున్నామనియు చూపించినచో వారుచదువుసంస్థకు పేరువచ్చును వారిజీవితములో యీగుణములవల్ల యెంతోలాభము గలదు లెక్కలు, రసాయనశాస్త్రము దేశచరిత్రలు యిటువంటివిషయములను నేర్చుకొన్నమాత్రమే చాలదు వారియందు నమ్మకముంచుటకుతోడ్పడు గుణములను వారుపెంపొందించుకొనవలెను. చెప్పినపనితప్పలేక చేయుచు మంచిపట్టుదలయు, బుజుత్వమున్ను, ఏకమత్యభావమున్నుగలవారు యెవరివద్దనైనను తమపని చక్కగా నెరవేర్చుకొనగలరు"

క్రొత్త తెలుగు వార పత్రిక

ఓరుగల్లు నగరపత్తనమున, ఓరుగల్లు" పత్రికయనుపేరున ఒకవారాపత్రిక నెలకొల్ప సంకల్పింపబడినది ప్రజలలో పరస్పరసోదరభావము పెంపొందించి రాజభక్తి దేశభక్తి ప్రజలయందువృద్ధిబొందించుటకై పత్రికయొక్క అవసరము యెంతయేనిగలదు ప్రస్తుతము, ఓరుగల్లు పత్రిక గోలకొండపత్రిక సైజులో దాదాపు ౧౨ పుటలుగల వారపత్రికగ ప్రకటింప ప్రయత్నింపబడుచున్నది పత్రిక ప్రతి బుధవారము వెలువడగలదు.

ముఖ్యముగ భాష విషయములగు కథలు, పద్యములు, స్థానికవార్తలు, దొరతనమువారిగష్తీలు, గ్రంథాలయోద్యమము, మానవధర్మములు, గ్రామ పునర్నిర్మాణము పరిశ్రమలు, చారిత్రికవిషయములు, మన్ననయుపయుక్తాంశములనుకూర్చి విలువగల వ్యాసములు విద్యావంతులచే వ్రాయించి ప్రకటింపబడును.

సంపాదకులు సాహిత్యసరస్వతి, కోకలసీతారామశర్మ

చందా పోషకులు రు౧౦-౦-౦ సహాయులు రు౫-౦-౦ చందాదారులు రు౩-౦-౦ ఆగసంవత్సరమునకు -౨-౦-౦ విడిపత్రిక లేక మాదిరిప్రతి ౦-౧-౦

మెదకుపురాభివృద్ధి

(ఒకవిలేఖరి)

మెదకు ౧౫-౪-౧౩౪౪ ఫ

మార్పులు

మెదకు హైస్కూలు ప్రిన్సిపాలుగారగు డాక్టర్ యూసుఫ్ హుసేన్ బి ఏ ఎచ్ డి గారిస్థానమున నిజామాబాద హైస్కూలు ప్రిన్సిపాలుగారగుమౌల్వీమహమ్మద్ హుసేన్ హబీబ్ యం ఏ గారు దయచేసినారు డాక్టరు విశ్వవిద్యాలయమున ప్రొఫెసరుపదవిపయి నియమింపబడినటుల తెలియుచున్నది

మునిసిపలు మార్కెటుగంజ్

స్థానిక లోకల్ఫండుకమిటీ తీర్మానముప్రకారము పుర మధ్యమున గంజ్ కట్టుటకు ప్రయత్నముజరుగుచున్నది మరియు మారగాయలకు ప్రత్యేకముగామార్కెటుకట్టుదురనియు తెలియుచున్నది పాడిండ్లు పడగొట్టించి రోడ్లు విశాలము చేయబడుచున్నవి మొత్తంమీద శ్రీమద్యం తాలుకదారుగారి యొక్క ప్రత్యేక శ్రద్ధవలన మెదకు త్వరలో అభివృద్ధినొందు సూచనలగుపడుచున్నవి

స్థానిక వార్తలు

మ. ఘ. న ప్రభువుగారి అనుగ్రహము

పత్తీగూడెంలోవున్న మంజూరుజంగ్ బహద్దురుగారి యింటికి మహాభువతవహించిన శ్రీనిజాంప్రభువుగారు గతగురువారంనాడు దయచేసిరని తెలియుచున్నది.

బందోబస్తు కచేరీకి సెలవు

హైదరాబాద్ బందోబస్తుమదదుగారగు మౌల్వీఅబ్దుల్ రహీంసా॥గారు మొన్న ౧౯ యిస్ఫంద్యారు ౧౩౪౪ సాలు నాడు కీర్తిశేషులైరని తెలియుచున్నది వారిఅత్మకు శాంతిచేకూరగ బందోబస్తుకచేరీకి ఒకరోజు సెలవుయివ్వనైనది.

కోళ్లప్రదర్శనములో బహుమతుల నిచ్చుట

హైదరాబాదు ౨౧ యిస్ఫంద్యారు ౧౩౪౪ ఫ —

నేటిసాయంత్రము కోళ్లతోటపనుల ప్రదర్శనముయొక్క వసారాలో పలువురుగొప్పవారును, వుత్పన్నాధికారులును చూడవచ్చినవారికి విశేషములనెఱుకపరచుచుండిరి గొప్పప్రముఖులు వారిపేర్లుక్రిందవివరింపబడినవి.

కర్నల్ సయిదిచద్దుక్సిన్యీకు బ్రెంచ్ మాల్గుజారీ శాఖా మంత్రులున్న, నవాబ్ రయీస్ యార్జంగుబహద్దరు వ్యవసాయశాఖ మరియుచేతిపనులశాఖ కార్యదర్శులును, నవాబ్ రహమత్ యార్జంగుబహద్దరు నగరరక్షక శాఖాధికారులు, మౌల్వీ నిజాముద్దీన్ హైదర్సా॥ వ్యవసాయశాఖ (నాజం గారును, వచ్చియుండిరి అతిథిరి పోలీస్బ్యాండు యుక్తముగ సంసిద్ధులైయుండిరి యువరాణి దురుషహవార్ సుర్ దావాబేగంగారు ౪ గ ౨౫ నిలకు విచ్చేసిరి బ్యాండువారుస్వాగతవాయిద్యమునుగించిరి పైచెప్పిన ప్రముఖులుయువరాణిగారికి సుస్వాగతము గావించిరి అనంతరము నిర్ణయించిన ఆగ్రాసనముపై యువరాణిగారుకూర్చుండిరి వ్యవసాయశాఖ కార్యదర్శులగు నిజాముద్దీన్ హైదర్ గారు గెలుపొందిన వారిపేర్లవివరపట్టిక చదువనారంభించెను శ్రీయుత హైదరషహవార్ దుర్దానాబేగం యువరాణిగారు గెలుపొందినవారికి బహుమతులనిచ్చి, కోళ్లతోటపనియొక్క వివరములనుచూచి వెళ్లిపోయిరి గెలుపొంది బహుమతులనొసగైనవారిపేర్లు క్రిందనుదహరింపబడినవి.

నవాబు మోయినుద్దౌలాబహద్దర్ గారు, నవాబు కౌజంగియార్జంగ్ బహద్దరుగారు, మిస్టరు నాసర్ లతీఫ్, మిస్టరు జమాలుద్దీన్ రెసిడెన్సి గార్డన్, రెడ్డిగారెడ్ మిస్టరుయర్, మిస్టరు యెడ్వర్డు మిస్టరు ఆజమఅలీ, మిస్టరు మొ జంహుసేన్, మిస్టరు షౌకత్ అలీ, మిస్టరు తోహీరొద్దీన్ మిస్టరు అదీరన్, మిస్టరు మెహతా, మిస్టరు బాబుశింగ్ గార్లు

వ్యవసాయ నాటకము

౨౩ యిస్ఫంద్యారు ౧౩౪౪ —

కోళ్లతోటపనుల ప్రదర్శనసందర్భమున రెండవరోజు పుష్పోద్యానములో ఒకనాటకమును ప్రదర్శింపబడినది నాటకవిషయముయొక్క సారాంశమేమనగా మంచిపద్ధతులచే ఎట్లు వ్యవసాయముచేయవలెనో, బీదరైతులకు సులభముగా బోధపడునట్లు తెల్పుటకై ఈనాటకముప్రదర్శింపబడెను ఈ నాటకము మౌల్వీసయ్యదుహుసేన్ సా॥ (మున్సిఫ్) గారు రచించిరి. పాత్రధారుల పేర్లు క్రిందివిధముగాగలవు

మిస్టర్ అలీజొద్దీన్ సా॥, మిస్టరు నసీరొద్దీన్ సా॥ హబీబుల్ రహమాన్ ఖమాయి, మిస్టరు హైదరలీమిర్జాసా॥, మిస్టరు ఇషాక్ గారెట్, పాత్రధారులకు నాటకప్రదర్శనసందర్భమున బహుమతులనొసగిరని తెలియుచున్నది

నగరపోలీసులకు బహుమతులు

౨౨-౪-౧౩౪౪ —

అధారమహకమాకుండి హైదరాబాద్ నగరరక్షకశాఖవారికి క్రిందిప్రకారంగా బహుమతులుయివ్వనైనదని తెలియుచున్నది బహుమతుల గైకొన్నవారివివరములు

౧ శ్రీయుత ఫజలెరసూల్ ఖానుసా॥ సదర్ అమీన్ గారికి	రు (౧౦౦)
౨ మిస్టర్ మౌల్వీ అషరఫ్ అలీసా॥ అమీన్ గారికి	(౪౦)
౩ మౌల్వీషేకు దాదె ॥ అమీన్ గారికి	(౫౦)
౪ దశరథరెడ్డి అమీన్ సా॥ గారికి	(౨౦)
౫. షేకుఉమను జమాదార్ గారికి	(౨౦)
౬ గులాం సందానిసా॥ జమదార్ గారికి	(౫)
౭ జవాన్ షంషీర్ సింగుకు	(౧౦)
౮ జవాన్ జహాన్గీర్ షరీఫ్ కు	(౧౦)

ఈప్రకారం బహుమతులీయబడినవని తెలియుచున్నది

శిపాయిలకు ఉరిశిక్ష

హైదరాబాదు, [ప్రెస్] జనవరి ౨౩— గడచిన మే మాసమందు హైదరాబాదునకు సమీపముననున్న కరావన్ అను గ్రామమందలి హిందూ దేవాలయములో అర్చకుడుగనున్న యొకనిని వానిసోదరిని హత్యగావించిరను కారణమున గోల్కొండ దళమునకు జెందిన యిరువురు సిపాయిలు అరెస్టుచేయబడియుండిరి, దాని ప్రతిధ్వని నిన్న హైకోర్టులో వినవచ్చెను జస్టిస్ నాజరియార్జంగ్ గారు కోర్టు పంచాయతీల అధిక సంఖ్యాకుల నిర్ణయముతో ప్రేద్దరు పంచాయితీలు ముద్దాయిలు దోషులనియు యిరువురు కారనియు తెల్పియుండిరి, ఏకీభవించి ముద్దాయిల నేరస్థులుగనే నిర్ణయించెను ధనసింగు, ప్రకాశ సింగు అనువారిద్దరికి ఉరిశిక్షను విధించెను వారినేరమునకు ముఖ్యోద్దేశము కొంగతనమని ప్రాసిక్యూషన్వారు తెలిపిరి ముద్దాయిలలో నౌకరు, నైజాము,, గారి రాచభవనము వద్ద కావలి కాయుచుండగ అరెస్టు చేయబడెను

కేసును పరిష్కరించుచు జడ్జిగారిట్లనిరి — ముద్దాయిలు యిరువురును యుద్ధభటులు, కావున శాంతి సామ్రాజ్యమునకు రక్షకులు, పౌరులక్షేమమునకు రక్షకులు అట్టివారు పాపిష్టి స్వల్పసొమ్మునకై హత్యానేరమునకు పాల్పడిరి అందుచేత వారు దయాదాక్షిణ్యతములకు అనర్హులు

రాకపోకలు

అలామియాసూఫీ గులాంరసూలుసా॥ రాజకీయ్యాలాని గారు హైదరాబాదు వచ్చియున్నారని తెలియుచున్నది.

హైదరాబాదునుండి ఆనరబిల్ రెసిడెంట్ బహద్దర్ గారు యిస్ఫంద్యారునాడు అజాంటాగుహల సందర్శనార్థమై ఔరంగాబాదుకువెళ్ళినారని తెలియుచున్నది

* * * * *

శ్రీయుత నవాబుహైదర్ నవాజుజంగు బహద్దరుగారు లే, ౨౩ యిస్ఫందారునాడు హైదరాబాదుకు తిరిగి విచ్చేయుదురని తెలియుచున్నది.

నైజాం రైల్వే పనివాండ్ర యూనియన్

గత జనవరి ౧౯౩౫ శుక్రవారము నాడు సాయంకాలము ౫ గం. ౪౫ ని లకు సికింద్రాబాదు ఆంస్టెడ్ హాలులో నైజాం రైల్వే పనివాండ్ర యూనియను వారు ఒక సభ జేసిరి. యూనియను ఉపాధ్యక్షుడగు యస్. వి. నాయక్, బి. ఏ. బారట్లాగారు అధ్యక్షత వహించిరి.

ఆగ్జిలరీ కే. వైద్యనాథన్ గారును, హెడ్ క్వార్టర్సు కార్యదర్శి ఆర్. రామచంద్రరావు గారును మొదట ఉపన్యసించుచు ప్రస్తుత పరిస్థితులు దరిద్రులగు పనివాండ్రను బాధించు ఆర్థిక... కష్టతరముగను నున్నవనియు. నేటి నుండి తప్పించుకొనుటకు ఉపాయము ఐకమత్యము గల్గి ఒక్క మాటకు లోబడి యుండు ఒకసేగవలె మెలంగుటయే యనియు చెప్పిరి.

అక్టింగుజనరల్ సెక్రెటరీ పి. సుబ్బారావు గారు ౧౯౩౪ అక్టోబరు నవంబరుల బులెటినును ఉర్దూలో తర్జుమా చేసిరి. (౧) సరిక్రమములో ౪ గంటలవారము. (౨) జినీవా. అంతర్జాతీయ కార్మిక కార్యాలయము, (౩) భారతీయ రైల్వే మహాసభ యొక్క ౧౫వ సమావేశము, (౪) జపానులో రైల్వేలు, (౫) వి. వి. గిరి, యం, యల్. ఏ., యూనియను అధ్యక్షుల గారి జీవితము, (౬) జీతము, జీతవృద్ధి. యిన్ని మొదల గువాటిని గురించి పనివాండ్రకష్టములు వీటిని గూర్చి బులెటినులో వ్రాయబడిన వ్యాసములను గురించి శ్రీయుత సుబ్బారావుగారు సులభమైన భాషతో విశదీకరించిరి. తుదకు వారు బులెటినును నైజాం రైల్వే పనివాండ్రకు చేసిన సేవను ప్రశంసించి అందరును దానికి సహాయము చేయవలయునని రి.

యస్. వి. నాయకు గారు బులెటినులో ప్రచురింపబడిన వ్యాసములను గూర్చి రెండుమూడు మాటలు చెప్పిన తర్వాత. పనివాండ్రను యిప్పుడుండు పొదుపు పెట్టెలను తీసివేయించి. వినగోట్టుటకై ఆజ్ఞాపింపబడినట్టి ఉ. చక్రముల పెట్టెలను పనమూడింటిని యిప్పించవలెసినదనియు. యీవిషయమును దయతో విచారించవలెసినదనియు ఏజంటు గారిని ప్రార్థించిరి. తర్వాతవారు ఒక చేతరగు పనివాండ్రలో భారతీయులకు ఒకవిధమైన జీతములున్నూ. ఆంగ్లోయిండియనులకు మరియొక విధమైన జీతములున్నూ యివ్వబడుచున్నవనియు, యీ రెండువిధములైన జీతములకును యెంతో వార కలదని యు చెప్పిరి. నివాసములను ఒసగుటలోను, యితరములైన నివాసములకు సౌకర్యములను కల్పించుటలోను, ఆంగ్లో ఇండియను లకువలె భారతీయులకు విద్యాసౌకర్యము ఏర్పరచకపోవుటలోను యట్టి భేదబుద్ధియే కనబడుచున్నదనియు ఉపన్యాసకులు విచారపడిరి. ఈవిషయమును గూర్చి జరిగినరిగ దేవిడ్లు గారు రైల్వేబోర్డు వారు విచారించుచున్నారు; మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు రైల్వే అధికారమును చేపట్టిన తర్వాత గూడ యిప్పుడుండు పరిస్థితులు కన్పించుచుండుట ఉపన్యాసకులు విచారమును కలగజేసెను. హిందువులకాని, ముసల్మానులుకాని, క్రైస్తవులుకాని, యూరపియనులుకాని, పార్శీలుకాని, ఆంగ్లో ఇండియను

[illegible] కార్మికులకు మధ్య భేదము ఉండరాదని ... జాతిభేదమును పాటించుటకు వీలుయూనియను నిజముగా ద్రోహముగును అట్టిభేదమును పాటించుటకై చేయుచుండుటయిక్కయుల మునకు కలిగించే పనివాండ్రను అందోళన చేయుచున్నారు త్వరలో మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారును, రైల్వే పాలకులున్ను అట్టి భేదము లేకుండ చూడవలయునని నాయక్ గారు చెప్పి ముగించిరి. పి. సుబ్బారావుగారు అధ్యక్షునకు కృతజ్ఞతా వందనము అర్పించినపిమ్మట "యూనియన్ కీజయ్, గిరిమహారాజ్ కీ జయ్" అను శబ్దములతో సభముగిసెను.

పింగిలి జనార్దనరెడ్డిగారి సాంవత్సరిక స్మరణోత్సవము

శ్రీ పింగిలి జనార్దనరెడ్డిగారి సాంవత్సరిక స్మరణోత్సవము ఆజా యిస్పందారు ౧౩౪౪ ఫ. ... తారీఖు నాడు సాయంకాలము ౫½ గంటలకు రెడ్డి విద్యార్థి వసతిగృహమునకు సంబంధించిన పుస్తకాలయభవనములో జరుగును. రాజా బహదర్ జస్టిస్ గిరిరావుగారు అధ్యక్షత వహించెదరు. కార్యక్రమములో వినోదకరములగు బహుమతిప్రదానమున్ను, అధ్యక్షోపన్యాసమున్ను గలవు:

మహారాజాబహదర్ గారి విందు

ఆజాయిస్పందార్ ౧౩౪౪ ఫ. తారీఖు నాడు సాయంత్రము బాగ్‌షాద్ మిర్జా షాలో మహారాజారాజయామాన్ శ్రీకృష్ణప్రసాద్ బహద్దరు యమీనుల్ సల్తనత్ సదర్ ఆజం; బాబె హుకూమత్ గారు విందు చేసిరి. అవిందుకు గొప్పగొప్ప ప్రముఖులు, న్యాయాధిపతులు. గొప్పఉద్యోగస్థులు, జాగీర్దారులు, సాహుకారులు వచ్చిరి. అందరికిని తగినవిధముగ మద్యాహ్న కేక్, పేటుసరి. ఐయిస్ క్రీం, ముసల్మ బిస్కట్, తేనీ యింకా పలువిధములైన ఆహారపదార్థములు యేర్పాటు గావించి యుండిరి. సికింద్రాబాద్, బొల్లారములనుండి, ఆంగ్ల ప్రముఖులు వచ్చియుండిరి. హైదరాబాద్ సికింద్రాబాదులనుండి వచ్చిన ... యీ క్రిందివారు గలరు.

నవాబు లత్ ఫత్ దౌలా బహాదర్ గారు, నవాబు మెహదీయార్‌జంగ్ బహాదర్ గారు, సర్ అమీన్ జంగ్ బహద్దర్ గారు నవాబు రాకత్ జంగ్ బహద్దర్, నవాబు ఫఖర్ యార్‌జంగ్ బహాదర్, నవాబు అలీనవాజ్‌జంగ్ బహద్దర్, నవాబు మిర్జా యార్‌జంగ్ బహాద్దర్, నవాబు శిద్దీఖ్ యార్‌జంగ్ బహద్దర్, నవాబు అక్బర్ యార్‌జంగ్ బహాదర్, నవాబు అతీక్ యార్‌జంగ్ బహాధర్, నవాబు రహమత్ యార్‌జంగ్ బహాధర్, మిస్టర్ మెకంజీ, రాజా బహద్దర్ ఖాజీపదీ షాద్, రాజాబహద్దర్ గిరిరావు సాహెబు. రాజాబహద్దరు వాయిధీశ్వర్వనాథ్ మిస్టరు భాస్కరశాస్త్రి, మిస్టరు పన్నాలాల్, మీజరు జా మున్, మిస్ లీలా నాయుడు. దివాన్ బహద్దరు అరాముద్ అయ్యంగారు,

---

ఆర్ధోదయ పుణ్యకాలము.

శ్రీపంధర్ క్షేత్రాంత ఆర్ధోదయ భావ సం॥ పుష్య బ॥ ౩౦ పీతుయాత్ర పుణ్యకాలమున శ్రీవిఠోబాదేవుని దర్శింపుడు యాత్రికులు నివసించుటకు తగిన వసతు లేర్పడియున్న ౧౩౦-౨-౧౯౩౫ శ్రీ భావ నామ సం॥ మాఘశుద్ధ దశమి బుధవారము శ్రీవిఠోబాదేవాలయం కట్టుటకు పని ప్రారంభమగును ఈ దేవస్థానం పండరీపుర దేవాలయమువలె కట్టబడును. ఈ దేవస్థానములో సహస్రకోటి శ్రీవిఠల్ నామములు స్థాపింపబడును. భక్తులందరు తమ తమ శక్త్యనుసారం శ్రీవిఠల్ నామములు లిఖించి ఆర్ధోదయ పుణ్యకాలమున సమర్పించినచో మిగుల పుణ్యము కలుగునని ప్రచురము చేయడమైనది.

శ్రీక్షేత్ర కిరపంధర్ పూర్. చిలకలగూడి రైల్వేస్టేషన్	ఇట్లు, భక్త నరసింహం

నగరపోలీసులను మెచ్చుకొనుట

మొన్న గ్రీసుదేశపు రాజాగారు కింగుజార్జి గారు హైదరాబాదుకు వచ్చియుండినపుడు నగరపోలీసులు చాల శ్రేష్ఠముగా పనిచేసిరని నవాబ్ రహమతుయార్ జంగు, కొత్వాలు సాహెబుగారు ప్రశంసను తెలియచేసినారు.

ప్లేగు శిబిరములో దొంగతనము

ప్లేగు యొక్క విజృంభణవల్ల, రాజా శివరాజబహద్దరుగారి జాగీరులో ధన్వంతు హీరాలాల్, కేసరిమల్ గార్లు నివసించు డేరములో ఎవరో జొరబడి సుమారు రూ ౧౦౦౦ విలువగల నగలను తీసికొనిపోయిరట.

ఆర్థికశాఖవారి ఆజ్ఞ

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు నోట్లమీద మార్పుచేసినటు యిద్దార్పు మెంటు ప్రకారం తెలిపి సంతకము చేయుటకు సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్షునకు, కార్యదర్శికిని అధికారమిచ్చునట్టి యీ క్రింది నోటిఫికేషను నెం. తారీఖు ౧౯ ఆజాయిస్పందారు ౧౩౪౪ ఫ. ఆర్థికశాఖవారిచే జారీచేయబడినది: —

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు సెక్యూరిటీల కానూను నెం II. (సం॥ ౧౩౩౦ ఫ) యొక్క దఫా ౨౨లో [౧] వ శాఖ ము చేయివ్వబడిన అధికారమును ఉపయోగించి ప్రభుత్వ ఆర్థికశాఖవారు ౩౦ అర్ది బెహస్తు ౧౩౩౩ ఫ. తారీఖునాటి నెం. ... నోటిఫికేషనులోని యీ క్రిందిమాటలను చేర్చవలెనని ఆజ్ఞాపించడమైనది: —

"సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్షుడును కార్యదర్శియు కలిసి"

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౪ ఫసలీ బహామన్ నెల మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండె క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ సూకా రు ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	మొదటిరకపు వడ్లు	రెండవరకపు వడ్లు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్క జొన్నలు	ఉలవలు	[illegible]
హైదరాబాదు నగరము	8_ 0	......	...	8_ 0	10_ 0	12_ 0	...	...	9_ 8	9_ 0
వరంగల్లు	9_ 0	17_ 15	20_ 1	7_ 4	13_ 12	13_ 1	...	13_ 11	8_ 9	9_ 2
కరీంనగరు	10_ 1	18_ 10	20_ 11	7_ 14	12_ 2	......	...	12_ 11	9_ 1	8_ 15
ఆదిలాబాదు	8_ 0	16_ 2	18_ 7	8_ 6	13_ 14	......	...	13_ 15	11_ 2	8_ 2
మెదకు	8_ 10	18_ 12	20_ 5	8_ 14	10_ 10	11_ 0	16_ 0	10_ 8	9_ 2	8_ 10
నిజామాబాదు	10_ 9	17_ 4	18_ 12	9_ 9	11_ 0	......	...	12_ 8	10_ 0	8_ 11
మహబూబునగరు	8_ 4	19_ 8	21_ 0	6_ 5	18_ 4	14_ 9	18_ 8	...	7_ 11	8_ 0
నల్గొండ	10_ 0	22_ 0	24_ 5	6_ 14	16_ 12	16_ 15	......	12_ 8	11_ 1	9_ 8
ఔరంగాబాదు	7_ 6	......	...	10_ 10	15_ 5	13_ 2	4_ 0	16_ 0	11_ 5	9_ 4
బీడు	6_ 11	12_ 0	16_ 0	9_ 5	14_ 12	13_ 9	...	...	10_ 14	8_ 11
నాందేడు	8_ 1	14_ 8	17_ 5	9_ 4	12_ 13	12_ 0	...	...	11_ 15	8_ 4
పర్భణి	7_ 11	......	17_ 11	9_ 11	13_ 9	10_ 5	...	...	10_ 7	9_ 4
గుల్బర్గా	6_ 2	16_ 0	17_ 0	7_ 2	10_ 11	12_ 6	13_ 0	...	7_ 11	[illegible]
[illegible]	7_ 10	......	...	10_ 10	13_ 0	13_ 8	...	...	11_ [illegible]	[illegible]11
[illegible]	6_ 12	13_ 0	14_ 8	6_ 15	10_ 1	9_ 5	..		6_ [illegible]	7 [illegible]
	[illegible] 4	......	16_ 0	10_ [illegible]	11_ 10	13_ 13	...		10_ [illegible]	[illegible]

గోలకొండ పత్రిక
శ్రీభావనామ సం॥ పుష్య బ॥ ౮
సోమవారము

మాతృభాషలో విద్య

౨

—:—

"No Hindu who has received an English education ever remains sincerely attached to his religion.,,

"It is my firm belief that if our plans of education are followed up there will not be a single idolater ... in Bengal 30 years hence,,
—Macaulay.,,

"ఇంగ్లీషువిద్యనేర్చిన యే హిందువుకూడ తనమతమందభిమానముంచడు."

,,మనవిద్యావిధానముప్రకారము చెప్పించిన, బెంగాలులో ౩౦యేండ్లతర్వాత ఒక్క విగ్రహారాధకుడుకూడ నుండడు."

అని ,,మెకాలే" ౧౮౩౬ క్రీ. శ. లో తన తండ్రికిజాబువ్రాసికొనెను. ఇదియే సర్వకాలములందును జయించినవారు పరాజితులైన జనులపై ప్రయోగించుచువచ్చినసమ్మోహనాస్త్రము. గత సంపాదకీయమున నీవిషయమును చర్చించియుంటిమి ఇంక నొందురెండు ఉదాహరణములిచ్చిన మాపాఠకులకు మాతృభాషయొక్క ప్రాముఖ్యత వెల్లడియగును.

ఇటలీ దేశము రోముసామ్రాజ్యాధీనమున నుండినంతవరకు ఇటాలియన్ భాషయణగద్రొక్కబడెను. రోమన్ భాషయే అంతటవ్యాపింపజేయబడెను. ఇటాలియన్ భాష ,,వల్గర్"(జంగ్లీల)భాషయని భావింపబడునట్లుచేయబడెను. కానియెంతకాలము? రోమన్ భాష ౧౪ శతాబ్దములవరకును ఇటలీపై అధికారముజూపించినను ఒక్కనాడు డాంటేమహాకవి ఉత్పత్తియై అతని,,డివైన్ కామెడీ" ఇటలీభాషలోనేవ్రాయబడినంతనే, ౧౪౦౦ ఏండ్లనుండి అణగియుండినజనులయుత్సాహము తటాలున బంధములద్రెంచుకొని యుప్పొంగిపోయెను. నాటినుండి యిటలీలోరోమన్ భాష మాయమై ఇటాలియన్ భాషయే యంతటను సమాదరణీయమయ్యెను.

జర్మనీకథను వినుడు. ఫ్రెడరిక్ (అతనికి "గొప్ప" అని, యితరరాజ్యముల స్వాతంత్ర్యనాశనమొనర్చినందున, బిరుదముకలిగెను) తాను యుద్ధములందు జయముపొందుటలో తృప్తినొందక, జర్మనులభాషనుకూడ నాశనముచేయమొదలుపెట్టెను. రాజ్యమంతటను ఫ్రెంచిభాషయే రాజకీయభాషగానేర్పాటుచేసెను. కాని అతనిని గోరీలోపెట్టిరోలేదో, జర్మనులందరులేచికూర్చుని ఫ్రెంచిభాషనురద్దుపరచి తమభాషనే అంతటను నెలకొల్పిరి. నేడాభాషాశక్తి అపారము అద్వితీయమని యెందఱునొప్పుకొనుచున్నారు.

ఇంకొకదృశ్యమును చూడుము. స్పెయినుదేశములో ముసల్మానులేకాక రోమనులుసహితము జోక్యముకల్పించుకొని తమతమభాషలకుప్రాధాన్యమిచ్చిరి కాని కొంతకాలమైనతర్వాతస్పెయినువారు ఉభయవిదేశీయభాషల యాధిపత్యమును తొలగించి తమభాషనేనిలుపుకొనిరి.

అన్నిటికన్న విచిత్రమగు సంశయము గనుడు. మనమందరిసంగతులు చెప్పితిమికాని హిందువులకథ చూడుడు. ఆర్యులు తమభాషయగు సంస్కృతము దేవభాషయని పేరిడికొని ఆభాషను తాముతప్ప యితరులు ముఖ్యముగా స్త్రీ, శూద్రులు మాట్లాడకూడదని శాసించిరి. ప్రపంచములో జయించినవారోడినవారిపై తమభాషను మోపి దానిద్వారా తమభావములు, తమ నాగరికత, తమమతము, వీనిప్రచారము చేయుచుండగా, ఆర్యులు తమభాష నితరులునేర్చిన తమతో సమానమగుదురనుభయముతో నిట్లు విపరీతముగా నాచరించిరి. ఫలితమేమన నేడు సంస్కృతము "చచ్చినభాష" (Dead language) అను బిరుదమును పొందినది.

సారాంశమేమన బలవంతము చేయనీ, చేయకపోనీ అన్యభాషయెన్నటికిని మాతృభాషనుచంపజాలదు.

పైవిషయములను సమన్వయించిఆలోచించినచో, జనుల మాతృభాషను పదివేలఅలెగ్జాండరులుగాని, నెపోలియనులుగాని, ఔరంగజేబులుగాని, ఎన్నటికిని ఏవిధముననైనను రూపుమాపజాలరు. సూర్యునివెలుగును మేఘపరంపరలు కొంతకాలముమాపి, ,,దుర్దినము"ను కల్గించిన కల్గింపవచ్చును. కాని యిది తాత్కాలికమే! ౧౮౫౩ క్రీ.శ. లో పార్లమెంటువారొక విచారణ కమిటీనేర్పాటుచేసిరి. వారుబెంగాలీభాషను ఇంగ్లీషుద్వారా మరిపించవచ్చునుగదాయని జే. సీ. మార్షుమన్ అనువారిని విచారించగా నతడిట్లనెను. ,,౩౦ లక్షుల జనులభాషనునిర్మూలించుట ఎవరిచేతను కానిపని. ఇంగ్లీషుభాషను వ్యాపింజేయుటకు మనమెంతెంత గొప్పప్రయత్నములుచేయుచున్నామో అంతంతగట్టిగా బంగాలీలుతమభాషను వదలకుండా పట్టుకొనుచున్నారు."

ఇక అన్యభాషలద్వారా విద్యచెప్పించుట వలన లాభమా,నష్టమాఅనువిషయమునుగురించి యాలోచింతము. అన్యభాషలద్వారా విద్యచెప్పించుట సర్వానర్థదాయకమని ప్రపంచమందు తెలివికలవారెల్లరును, న్యాయబుద్ధికలవారందరును, అంగీకరించినవిషయము. క్రీ. శ. ౧౮౫౯ లో ,,కల్కత్తారెవ్యూ" లో నొకపండితుడిట్లు వ్రాసెను:—

"History tells us that no nation has ever yet been civilised or educated, save through its own vernacular, and that the uprooting [illegible] vernacular is the extermination of the [illegible] at last of all its peculiar characteri[illegible]. Speech, thought, and existence are so [illegible] bound together, that it is impossible t[illegible] [illegible]parate them (They a[illegible] the great trinity [illegible]"

దీనిభావమేమన ,,ప్రపంచమందేజాతియైనను, తనమాతృభాషద్వారావిద్యత్తునందుటకానినాగరికతపొందుటకుగాని అసంభవమనిచరిత్రబోధించుచున్నది.మాతృభాషను పెకలించి వేయుటవల్లఆజాతిని నిర్మూలించుటయగును.లేదాఆజాతియొక్కప్రత్యేక నైసర్గికగుణములు ధ్వంసముచేయుటయగును. భాష, భావము, భవము—ఈత్రికారత్రయము, అత్యంత సన్నిహితపద్ధతిపై కూడియున్నది. ఈ మూడింటిని వేరుపరచుటదుస్సాధ్యము. జాతీయైక్యతకు నీమూడును మూర్తిత్రయమువంటివి."

ఈపైవిషయముల పర్యాలోచించిచూచిన మాతృభాషాప్రాముఖ్యత అన్నిసమస్యలకన్నమిన్నయని గ్రుడ్డివాడుకూడ చెప్పగలడు. అట్టిచో మన హైద్రాబాదులోని విద్యాపరిస్థితులెట్టివి, అందుహిందువులస్థానమెద్ది, ముఖ్యముగాఆంధ్రుల పరిస్థితులెట్టివి, అనువిషయములు అందరకును స్ఫురింపకమానవు. ఆసంగతుల ముందుచర్చింతుము.

—

సవరణ

—

౧౩ పుటలోని "కొన్ని అంకెలు" అనుదాని క్రిందనాల్గుఉపశీర్షికలో "గ్రామములోనిజనులు" అనుటకుమారుగా "గ్రామములలోనిజనులు" అనియు "నగరమునులు" అనుటకుమారుగా "నగరవాసులు" అనియుసవరించి పాఠకులు చదువుకొందురుగాక!

—

ఉద్యోగ విషయములు

—

ఫయజుద్దీన్, మున్సిఫ్, గుల్బర్గాగారు ౨౨రోజులుసెలవుపొందినారు. వారిస్థానములో మీర్జామహమ్మదుఫరూక్, ప్రొబేషనరుగారు పనిచేయుదురు

హాఫీజుమహమ్మద్‌మున్సిఫ్.నారాయణపేటగారికి ౨౮ రోజులసెలవులభించినది. మెహిదీఅలీ. ఎచ్. సి. యస్.గారు వారిస్థానమునపనిచేయుదురు.

ప్రధానమంత్రిగారిఆజ్ఞచే నల్గొండజిల్లాజడ్జిఆగున్నసత్ అలీగారికి ఆరునెలలుసెలవుఒసంగబడినది. వీరిస్థానములోఅబుల్‌ఖాలిక్ ఎచ్.సి.యస్. (అడిషనల్‌జడ్జిపర్భిణీ)గారు పనిచేసెదరు గులాంహుసేన్, సీనియర్‌మున్సిఫ్. పర్భిణీగారు,అడిషనల్‌జడ్జీ పర్భిణీగాపనిచేసెదరు.ఫకరొద్దీన్‌గారుపర్భిణీమున్సిఫ్‌గాపనిచేసెదరు.

—

నిజాంరాష్ట్రవిద్యావిధానమును సంస్కరించుటకు సూచనలనుచేయుటకు నియోజించబడినకమిటీనుండి ఆంధ్రమహాసభా స్థాయిసంఘకార్యదర్శికి సదరుసంఘముయొక్క అభిప్రాయముకోరుచు పత్రికపంపబడెను. యెట్టి అభిప్రాయమునుపంపించవలసినది ఆలోచించుటకుకేంద్రసంఘసమావేశమును జరుపుటకైఅధ్యక్షులగు పులిజాలవెంకటరంగారావుగారు నగరమునకువచ్చిరి. కమిటీవారుయెట్టిఅభిప్రాయము పంపవలసినది తీర్మానించుకొనినట్లు తెలియుచున్నది.

ఇదివరకు మతశాఖాధ్యక్షుడుగానుండిన హబీబుల్‌రహిమాన్‌ఖాన్‌షేర్వాణీగారు రేపోమాపో యిక్కడికివత్తురని తెలియుచున్నది.

మీరుమహమ్మదలీఖాన్‌గారికి తబాదిలా ఉత్తరువైనందువలననారు గతబుధవారముసాయంకాలము వరంగల్లుసెషన్సుజడ్జీపనికైపోయిరి.

—

మలేరియానివేదిక

—

బహమన్ ౧౩౪౪ ఫ.

—

౧౩౩౯ వ ఫ. తో అంతమగు ౬ యేండ్లలోమలేరియను అణచుటకై యెట్టిచర్యలు గైకొనబడవప్పుడు హైద్రాబాదులోనుండు ౫ముఖ్యాసుపత్రులలో నెలకుసరాసరి ౧౨౫౦ మందిమలేరియా చికిత్సకై వచ్చుచుండిరి. ౬ యేండ్లవిదవనుండి మలేరియాను నణచుటకై యత్నముచేసినపిమ్మట ౧౩౪౪ ఫ. బహమన్ నెలలోయీఆసుపత్రులనుహాజరైనవారు ౨౩౪ మంది ఇతరరోగములకొరకై చికిత్సకైవచ్చువారిసంఖ్య రెండింతలైనది.

మలేరియా ఉద్యోగులకు ౧౮౬౬ యిండ్లలోప్రవేశము సంగబడలేదు, ఈయిండ్లలో బావులున్నవి ఈబావులవల్లమలేరియా వ్యాపించుచున్నది కాబట్టి యీయిండ్లలోకి ప్రవేశమువివ్వకపోవుటవలన మలేరియా నిల్చియుండుటకు అవకాశమిచ్చినట్లైయుండును.

బావులు శాశ్వతముగా పూడ్చబడెను కచ్చావ బావులలో నీటిలో ౬౬౨౬ సార్లు ప్యారిస్‌గ్రీను౧౫౫౪ సారులు ఆయిలుకలిపి శుద్దిచేయబడెను.

౯౨౦ కొట్లు ౧౮౪ సారులు ప్యారిస్‌గ్రీనుతోను ౭౩౩ సారులు ఆయిలుతోను శుద్ధిచేయబడెను ౧౬౫ మడుగులను ౨౬ మురుగుకాల్వలను యిటులే శుద్ధిచేయబడెను. ౫౬ ౧౮ గుండెలుపగులగొట్టబడెను.

మూసినది లోమలేరియా బీజములులేవు హుసేన్‌సాగరు యితరపెద్దచెరువులు యిట్లుసక్రమముగా శుద్ధిచేయబడుచున్న మలేరియా తగిలినవారి సంఖ్యయు చాలతగ్గినది

కాలమాన నివేదిక

౧౮ యిస్ఫందారు ౧౩౪౪తో అంతమగు వారము

శీతోష్ణ స్థితి

గాలిలో చెమ్మలేను చల్లగా నుండెను అప్పుడప్పుడు ఆకాశమునందు మబ్బుకనబడుచుండెను

పైరు

ఖరీఫు కోతముగిసినది కొన్ని ప్రాంతములలో ప్రత్తి యేరుచున్నారు గుల్బర్గాలో కొలదిచోట్లలోను, ఔరంగాబాదులో అక్కడక్కడను చలిగాలివల్ల రబ్బీకి నష్టముకనబడుచున్నది మహబూబునగరులో కొలదిచోట్లలోను, గుల్బర్గా రాయచూరులో అక్కడక్కడను చెమ్మతగ్గి నష్టముకనబడుచున్నది, అక్కడక్కడ రబ్బీ కలుపు తీయబడుచున్నది తెలంగానాలో కొన్ని చోట్లను, మరట్వాడాలో కొలదిచోట్లలోను కోతకూడ ప్రారంభమైనది ఇక తాబీ కొలదిచోట్లలో మొలకలెత్తుచున్నది

నీరు, మేత

గుల్బర్గా రాయచూరు జిల్లాలో మేతతక్కువగానున్నది రాయచూరుజిల్లాలో కొలదిచోట్ల త్రాగుటకునీరు తక్కువగానున్నది వరంగల్లు, కరీంనగరము, ఉస్మానాబాదు జిల్లాలలో పశువ్యాధి ప్రబలియున్నది

ధాన్యముల చిల్లరధరలు

గోధుమలు	కాలీయాంకి	రూ ౪ శేర్లు
బియ్యము	,	రూ ౧౦ ,
జొన్నలు	,,	౧౩౪ ,,

నిజాం రాష్ట్రములో ప్రత్తిపైరు

౧౩౪౩-౪౪ ఫ॥ మూడవ నివేదిక

(౧౯౩౨-౩౩తో అంతమగు అయిదేండ్ల మొత్తముపై నిజాంరాష్ట్రములో ప్రత్తి వేయబడుభూమివిస్తీర్ణము మొత్తము ఇండియా అంతటిలో ఆదేపంట వేయబడు మొత్తము భూవైశాల్యములో ౧౦౦౦లో ౧౪౯పాళ్లుండెను.)

ఈనివేదికలో ఖరీఫు, రబ్బీ ప్రత్తి క్రింద నుండదగునని అంచనా వేయబడినట్టి భూమివిస్తీర్ణమున్న, కోతఅయినట్టి లేక కావచ్చునని తోచినట్టి ఫలిత మెంత అయినది యు తెలుపబడును.

అంచనా వేయబడిన భూవిస్తీర్ణము ౨౯౪౭౫౦౦౫ ఎకరములు గతసంవత్సరమిదేనివేదిక సమయమున ౩౬౫౪౭౦౨౩ యెకరములుండెను, అనగా ౬౭౬౫౧౭ యెకరములు ౧౦౦౦౦ యెకరాలకు ౧౭౫౫ వంతున తగ్గినదన్నమాట, అయితే యిదే సంవత్సరపు రెండవనివేదికతో పోల్చి చూచినట్టైతే విస్తీర్ణము ౩౬౨౯౪౯ యెకరములు హెచ్చినది తెలంగానాలో ౬౭౭౨౩ యెకరములును మరట్వాడాలో ౨౯౫౧౨౯ యెకరములును హెచ్చినవి) రబ్బీలో యెక్కువగుటయే యిట్లు ౧౦౭౦౦కు ౧౩౭౭ యెకరములు హెచ్చుటకు కారణము

ఖరీఫు పైరు క్రింద గల జిల్లాలలో కొన్నిచోట్లలో అతివృష్టి వల్ల పాడైపోయినది

రబ్బీ తుదపకాలమునకు ప్రారంభము కాలేదు ఇప్పుడు యింకా జరుగుచున్నది ఈసారి నివేదిక సమయమునకు మరికొన్ని అంకెలు రావచ్చును

ఫలితము ౪౯౯౦౨ ప్రత్తి బేళ్లు కావచ్చునని యీ గతసంవత్సరములో యిదే సమయమున ౬౦౩౨౨ బేళ్లురావచ్చునని అంచనా వేయబడెను యీసారి కలిగినతగ్గుదలకు కారణము శీతోష్ణస్థితులు సరిగానుండకపోవుటయే.

నిజాం రాష్ట్రములో జొన్నపంట

౧౩౪౩-౪౪ ఫ యొక్క రెండవ నివేదిక

[౧౯౩౨-౩౩తో అంతమగు ౫ ఏండ్లలో నిజాంరాష్ట్రములో జొన్నక్రింద నుండిన భూమి మొత్తము భారతదేశములో జొన్న క్రిందనుండిన భూములో ౧౦౦౦౦ ఎకరములలో ౨౩౧౦ ఎకరములుండెను

రెండవనివేదికలో జొన్న (ఖరీఫు, రబ్బీ) క్రింద నుండు భూమివిస్తీర్ణము యెంతయైనదియు ఆపైరుస్థితి యెట్లున్నదియు తెలుపబడును. సశేషము

హైదరాబాదు యింజనీరుకు ఆహ్వానము

మెల్బోర్న శతవార్షికోత్సవము ఆస్ట్రేలియాలోని ఇన్స్టిట్యూట్, ఆఫ్ యింజినీర్సు అను సంఘము యింజనీర్ల మహాసభజరుగును యీ ఇన్స్టిట్యూటు వారు వివిధదేశములలో నుండు యింజనీర్లకు ఆహ్వానములనంపినారు అందులో మన ఉస్మానియా విశ్వవిద్యాలయములో నిరార్మాణపు యింజనీరింగు శాఖకు అధ్యక్షుడుగనుండి యీమధ్య చాలించుకొనిన అర్. కే వారింగ్ గారికిని ఆహ్వానము వచ్చినది ఆయన త్వరలో వక్కడికి పోవుదునని అనుకొనుచున్నారు. ౧౯౩౩ జులై నెలలో హాలండ్ దేశియాలో జరిగిన పెద్ద ఆనకట్టల అంతర్జాతీయ కాంగ్రెసుకును వీరు ఆహ్వానింపబడి పోయియుండిరి.

ప్రభుత్వశాఖల వ్యయకర్తన ప్రారంభము

కరోడ్గిరిశాఖలో త్రోవచూపబడనుండుట

[విలేఖరి]

నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహాదర్ గారు అదాయవ్యయ పత్రములో వివిధశాఖలు తమవ్యయమును తగ్గించుకొనవలసిన అవసరము యేర్పడినదని సూచించినందుకు ఫలితము కనబడు సూచనలు అటప్టించినవి అన్నిటికంటె మొట్టమొదటిదెబ్బ కరోడ్గిరిశాఖపై తగులుచున్నట్టున్నది మాల్గుజారీనుండి కరోడ్గిరి కార్యాలయమునకు సుమారు రూ ౪౦౦౦౦ అవరకు ఖర్చులో మిగిలించవలసినట్లుగ ఆజ్ఞవచ్చినదట. మాల్గుజారినుండి ఒకరయింత మొత్తము యేవిధముగా మిగిలించబడునో పరిచూచుకొనుటకై ప్రత్యేకముగా నియోజించబడినారట

తాత్కాలికముగ పనిచేయుటకై నియోజించబడినవారు విరమించుకొనునట్లు చెయబడవచ్చునని ఊహించబడుచున్నది. మరియు జిల్లాలలో అమీన్ సర్కిళ్లను యిప్పుడుండు వాటిని రెండుమూడింటిని కలిపి ఒకరికే ఒప్పజెప్పెదరని యు ఊహించుచున్నారు ఉద్యోగులు రూ ౧౦౦ లకపైబడిన జీతములలో నూటికి రూ ౧౦ లవంతున తగ్గించికోరబడెనని మిగులుదలను చూపిన బాగుండును అట్లుకాక కొందరిని సాంతముగా తొలగింపబడిన చిన్న జీతములు గలవారికి నిరుద్యోగ కష్టములు కల్గునేమోయని భయపడుచున్నారు

నాజంసాహెబ్ గారి ప్రధానకార్యాలయములో యెవరెవరు తగ్గించబడుదురో తెలియుటలేదు కొన్నిరోజులుగా ప్రతిరోజును కరోడ్గిరి కమిషనరు గారున్ను, అసిస్టెంటు కమిషనరులున్ను, డిప్యూటీ కమిషనరులున్ను, యింకను మాల్గుజారీ నుండివచ్చిన యిద్దరో ముగ్గురో ఆఫీసర్లును దీర్ఘముగా ఆలోచించుచున్నారట నిజమైన వివరములు యింకా ౧౦ రోజులకుగాని తెలియవని అనుకొనుచున్నారు ౧౩౪౩ ఫసలీ కరోడ్గిరి నివేదికకూడ అచ్చుకాపోయేదానిని కడపటి యీ వ్యయకర్తనమును గూర్చి రెండుమూడుమాటలు వ్రాయుటకై నిల్పియుంచినారని యు అనుకొనబడుచున్నది

సదర్ మహాసభలో గూడ వ్యయకర్తనము అవలంబింపబడనున్నదని తెలియుచున్నది

జార్జిచక్రవర్తి జూబిలీ చూచుటకు యక్స్ప్రెస్

త్వరలో జరుగనున్న జార్జిచక్రవర్తి జూబిలీ మహోత్సవమునకు లండనకు అందరిని తీసికొనిపోవుటకై అమెరికన్ యక్స్ప్రెస్ కంపెనీ వారు జలయానములను యేర్పాటుచేసియున్నారు ఈ యక్స్ప్రెస్ బొంబాయిలో బయలుదేరినలోను, స్ట్రెయిట్సు సెటిల్మెంట్సు చైనా, జపాను, హవాయి యునైటెడ్ స్టేట్సు చూచికొనిపోవుదు జూబిలీ సమయమునకు లండనులో చేరునట హైదరాబాదునుండి పోదలచినవారు రఘునాథ్ మల్ బ్యాంకుకువద్ద టిక్కట్టులనిచ్చి స్థానములు పొందుటకు యేర్పాటు చేయబడినది

నైజాం కాలేజి సైన్సు ప్రదర్శనము

నైజాం కాలేజి అసోసియేషను వారు ప్రతిసంవత్సరము సుప్రదర్శనమును జరుపుచుందురు ఐదవసంవత్సరపు ప్రదర్శనము ౧౯౩౫ ఫిబ్రవరి ౧,౨ తారీఖులలో జరుగునట.

ఈస్టుఅండ్ వెస్టు కార్పోరేషన్ మోసము

ఈస్టుఅండ్ వెస్టు కార్పోరేషన్ పేరుతో హైదరాబాదు నగరములో ఆలీముద్దీను అను వకీలును మోసపుచ్చియుండిరను నేరముపై ఏ ఎచ్ కైడి, ఫిర్జామిఅను నిద్దరయిదివరకు విచారణచేయబడుచుండెను గదా? ఆకేసు గతసోమవారమునాడు మూడవనగర ఫౌజ్దారిన్యాయాధిపతియగు అబ్దుల్ హమీద్ ఖాను గారి యెదుట విచారింపబడెను, కేసుతుదకు వాయిదావేయబడెను

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయము

[సుల్తాను బజారు, హైదరాబాదు]

బహిరంగసభలు

(నిలయ మందిరంలో)

31 జనవరి 1935 6_30 గంటలు

గురువారం సాయంకాలం

శ్రీకృష్ణదేవరాయల జన్మదినోత్సవం

అధ్యక్షులు శ్రీ ప్రొఫెసరు విద్వాన్ సరిపల్లివిశ్వనాథశాస్త్రిగారు, ఎం. ఏ.

ఉపన్యాసకులు: 1. శ్రీమతి కె. లక్ష్మీబాయిగారు,
మెట్రిక విద్యార్థిని బాలికల ఉన్నత పాఠశాల
విషయం—కృష్ణదేవరాయల ఆంధ్రభాషా పోషకత్వము

2. శ్రీ బదురు వేంకటశేషయ్యగారు, బి. ఏ.
విషయం—ఆంధ్రభాషాభ్యుదయము

3. శ్రీ నందగిరి వేంకటరావుగారు, బి. ఏ.
విషయం—రాయలనాటి స్త్రీ

---

1 ఫిబ్రవరి 1935 6-30 గంటలు

శుక్రవారం సాయంకాలం

ఉ ప న్యా స స భ

విషయం.-నాట్యకళ — నేటినాటకములు

ఉపన్యాసకులు: సుప్రసిద్ధ నటులగు శ్రీ డాక్టరు కె. శివరామకృష్ణయ్యగారు.

అధ్యక్షులు. శ్రీ ప్రొఫెసరు తణికెళ్ల వీరభద్రుడుగారు,ఎం. ఏ. ఎల్. టి.

అందరు సభకాలానికి దయచేయ ప్రార్థితులు. స్త్రీలకు ప్రత్యేక స్థలంకూడా వున్నది.

28-1-35

పెద్దినరసయ్య.
గౌరవకార్యదర్శి.

చక్కెర కంటె బెల్లము మంచిది

గాంధిమహాత్ముని అభిప్రాయము

ఢిల్లీ, జనవరి ౨౨:—

గాంధిమహాత్ముడు మరల సత్యాగ్రహమును ప్రారంభింపవలెనను నుద్దేశముతో గ్రామములనుగూడ దీనిలో సాహాయ్యము నట్లుచేయుటకే గ్రామపరిశ్రమలసంఘము నేర్పరచెనని దొరతనమువారను మానపడుచు నొక సమ్మ్యులను ప్రకటించిరని తెలియుటచే దానిని గూర్చి యునైటెడ్ ప్రెస్సు విలేఖరి మహాత్ముని సందర్శించి ప్రశ్నించెను.

మహా: ,,నేను మరల సత్యాగ్రహమును పూనవలసివచ్చినచో ప్రత్యేకముగా నే పూనుదును గాని యిట్టి సంఘముల ద్వారా యేర్పాటు చెయ్యను. నివిలు అనుపదము పూర్తిగా తెలుసుకొను నెడల అన్ని అనుమానములును తొలగిపోవలెను. నేను పుట్టినది మొదలు యోపనిని గూడ నిగూఢముగా అనగా మరియొకపనికి మాటుగా చేసియుండలేదు. నేను సత్యాగ్రహమును ప్రారంభించవలెనను ఉద్దేశముతో గ్రామ పరిశ్రమలసంఘము నేర్పరచలేదు. గృహపరిశ్రమలను వృద్ధినొందించుటకు మాత్రమే దీని నేర్పరచితిని.

ప్ర: గ్రామపరిశ్రమలసంఘము పని యెప్పుడు ప్రారంభమగును?

మ: వివిధయోజన్నులవారు గ్రామములలో పని నెప్పుడు ప్రారంభించెదరని యడుగుటచే ఏ యభిప్రాయము ప్రకటించుటకు నేనా తేది నిప్పుడు నిర్ధారణగా చెప్పజాలను. ఈ ప్రయత్నములో నీలైనంతవరకు పొరబాటులు జరుగకుండ చేయవలెనను నుద్దేశ్యముతో మేము బాగుగా నాలోచించి యోపని చేయుచున్నాము. అనేకవిధములగు పరిశ్రమలను ప్రారంభించవలసి యున్నది. ఈపని ఆదివరకు నౌకాసంచారము జరుగని సముద్రములో పటము యొక్క సహాయము లేకుండ నౌకాప్రయాణము చేయుటవంటిది ఫిబ్రవరి నెల మొదటి తేదీని వార్ధాలో గ్రామపరిశ్రమలసంఘసభ జరుగును. అప్పుడు నిర్ధారణగా కొంత పని జరుగును ఈలోగా మేము ఒక్క నిమిషమైన వ్యర్థపరచుటలేదు అనేక ముఖ్యవిషయములను తెలుసుకొనుచున్నాము. మాకు సహాయము చేసెదమని చాలమంది వాగ్దానము చేయుచున్నారు.

ప్ర:—అన్ని రాష్ట్రములలోను యేక కాలమున నే శాఖాసంఘములు నేర్పరచెదరా? లేక కొన్ని స్థలములలో మాత్రమే యేర్పరచెదరా? ప్రధానకార్యాలయ మెచటనుండును? మీరు ఢిల్లీవిడచినతోడనే నిచటనొక శాఖా కార్యాలయము నేర్పరచెదరా?

మ:—మేము దేశమందంతటను యోజన్నుల నేర్పరచెదము గాని శాఖల నేర్పరుపము. ప్రతిగ్రామము నను ఒకనికేంద్రముగా చేసికొనియే మా యాశయము. నేనిచటనుండి బయలుదేరులోగా నిచటనే జెన్సీయేర్పరతునో లేదో చెప్పజాలను గాని ఆ చేత ముఖ్యవిషయములను నేను తెలుసుకొనుచున్నాను. అధికారివిజజనమువలన అన్ని పనులును సంగాడనుగును వార్ధాలో సేఠ్ జమనాలాల్ బజాజ్ గారు చాలఖరీదుగల తోటను ఇచ్చిరి. అవసరమైనచో యింకను భూమినిచ్చెదమని రిగాన ప్రధానకార్యాలయము వార్ధాలో నుండును.

ప్ర:—అంతరించిన, అంతరింపనున్న పరిశ్రమలను సంబంధించినవిషయములన్నిటిని తెలుసుకొనుటకు మీరు ప్రభుత్వవర్గములవారి సహాయమునుగూడ పొందెదరా? లేక ఎవరి సహాయమును కోరకుండ సంఘమువారే ప్రయత్నించెదరా?

మ:—పనిచాలగొప్పది కాన యితరుల సహాయము లేకుండ సంఘమువారు పనిచేయజాలరు గాన ప్రభుత్వవర్గముల సహాయమును యితరుల సహాయమునుగూడ సంఘమువారు కోరెదరు.

ప్ర:—ప్రాచీనకాలమున మంచిదశలో నుండిన కొన్ని పరిశ్రమలు వేలకొలది ప్రజలకు జీవనాధారమును కలిగించుచుండెను. అవియిపుడు అంతరించినవి. కనుక చాలమంది కవిరళకము... గానుండెనను కారణమున వాటనన్నిటినిగూర్చి మరల లేవనెత్తవలెనా లేక ప్రపంచమందలి ఆర్థిక వాణిజ్యసంఘర్షణమునకు పోటీగా నట్టివనితోచిన వాటినిమాత్రమే లేవనెత్తెదరా?"

మ:—గ్రామవాసులు నితరులు అర్థికస్థితిని వృద్ధినొందించుటకు సహకరించునట్టి పరిశ్రమలన్నిటిని లేవనెత్తుటకే సంఘమువారు ప్రయత్నించెదరు. ప్రపంచసంఘర్షణమున కవిగురియగునా కాదా అని ఆలోచింపరు.

ప్ర:—మనదేశమున జట్టల మిల్లులవారు ఖద్దరు పరిశ్రమపట్ల అభిమానమును చూపియుండలేదు. ఇపుడు పెద్దయెత్తున జరుగుచున్న పరిశ్రమలకు పోటీగా కలుగునట్టి గృహపరిశ్రమలనుగూడ సంఘమువారు లేవనెత్తునెడల బట్టల మిల్లులవారితోపాటు యితరపరిశ్రమలుగూడ సంఘమునకు ప్రతికూలురు కారా?

మ:—బిస్కట్టుఫ్యాక్టరీలు, చక్కెరఫ్యాక్టరీ, పిండిమరలువున్నగు యంత్రశాలల యజమానులు ప్రతికూలురుగా నే యుందురు. కాని యీయిబ్బందులను అతిక్రమింపగలుగుదుమని నేను దృఢముగా విశ్వసించుచున్నాను.

ప్ర:—పంచదారపరిశ్రమకు బెల్లము గృహపరిశ్రమ పోటీయగును. పంచదారపరిశ్రమకు రక్షణ మున్నది. దానికి చాలఅభివృద్ధిగూడకలిగినది. ప్రజలు బెల్లమునే హెచ్చుగా వాడవలెనని సంఘమువారు ప్రచారముచేయదలచినట్లు పత్రికలలో ప్రకటింపబడెను. అపుడు పంచదారఫ్యాక్టరీలవారు ప్రతిఘటించుటమానెదరా?

మ:—వారు ప్రతిఘటింపకమానరు. ప్రజలు చక్కెరను వదలివేసి బెల్లమునే ఉపయోగించుచుండునెడల దానివలన వారికే గొప్పమేలు కలుగగలదు ,,చక్కెరలో పుష్టినిచ్చు వస్తువులులేవు బెల్లములోనవి హెచ్చుగానున్నవి" అని డాక్టరు విశ్వనాథన్ గారు ప్రజలఆరోగ్యము వృద్ధిబొందుటకు సంఘమువారు చేయునట్టి ప్రయత్నమును పంచదార ఫాక్టరీలవారు ప్రతిఘటింపగోరెదరు. ఈవిషయమున దేశీయులు సంఘమునకు తోడ్పడవలెను.

ప్ర:—ఇదివరకు గ్రామములలో నంతరించినపరిశ్రమలను మీరిపుడు లేవనెత్తుటవలన కొలదిమంది మహాశక్తిసంపన్నులు తమ లాభములను గడించుచుండగా ప్రజల మేలు కొరకు వివేకముతో దేశమునందంతటను గొప్పయెత్తున ధనికులు పరిశ్రమలనే వృద్ధిబొందించుట తటస్థింపదా?

మ:—నాకు తెలిసినంత భారతదేశము అతివిశాలమైనది. ఈదేశమున కోట్లకొలది ప్రజలకు సంవత్సరములో నాలుగు నెలలు వ్యవసాయసంబంధములగు పనులేవి యుండుటలేదు. వారు సోమరులుగా నుండవలసివచ్చుచున్నది. అట్టిచో ధనికులు దేశమునంతటను యీ పరిశ్రమలనే పెద్దయెత్తున నేర్పరచుచున్నయెడల వీరివారికి సుఖజీవనముదొరకుటకు ఏది ధనసహాయకమగును? గ్రామములలో స్త్రీలును పురుషులును తీరుబడికాలములో తమయింట్లలో చేయదగిన పరిశ్రమలనుగూడ ధనికులు పెద్దయెత్తున యేర్పరచునెడల కోట్లకొలది ప్రజలకు జీవనాధారము లేకుండపోవును. వారుఉండిలేక మాడవలసివచ్చును. అట్టివానికి కలుగకుండవారికి వేరువృత్తులను చూపవలసి యుండును. లేదా గ్రామములో జరుపుటకు వీలులేని పరిశ్రమలను మాత్రమే ధనికులు పెద్దయెత్తున ప్రారంభించుటమంచిది

ప్ర:—గ్రామపరిశ్రమలసంఘమునుగూర్చి దొరతనమువారు సమ్మ్యులనుపంపిరి. మాటవిని మీరెవ్వనచో సంఘమునకును ప్రభుత్వమునకును సంఘర్షణమేర్పడునా?

మ:—పారిశుధ్యవిషయమునందు తప్ప తక్కిన యేవిషయములలోను ప్రభుత్వాశయమునకును సంఘము వారి ఆశయమునకును పోలికలేదు. కావున సంఘర్షణము కలుగుటకవకాశము లేదు. ఆట్టిది కలుగునెడల నది సంఘమువారివలన కలిగింపబడదు. ఏ గ్రామములలో దొరతనమువారి యుద్యోగులు పారిశుధ్యము కొరకు పనిచేయుచున్నారో ఆ గ్రామములలో మేము పారిశుధ్యవిషయము నపహ చేయము. మేము దొరతనము వారి యుద్యోగులకు సహాయపడెదము గాని వారికిపోటీగా పని చేయము

ప్ర:—దొరతనము వారిచేత పంపబడిన సమ్మ్యులను... పత్రికలలో ప్రకటింపబడిన దానిని మీరు చదివితిరా?

మ:—చూచితిని

ప్ర:—,,గ్రామపరిశ్రమలసంఘము నేర్పరచుటవలన గాంధిగారికి గ్రామములతో నధికముగా సన్నిహితసంబంధము కలుగుటకవకాశమేర్పడును. ఇటువంటి మరల గొప్పయెత్తున గాంధిగారు సత్యాగ్రహమును ప్రారంభించుటకీయవకాశమును బాగుగా నుపయోగించుకొందురు" అని దొరతనమువారు మానిరుచుచున్నట్లు సమ్మ్యులవలన తెలియుటలేదా?

మ:—నేను దానినిగూర్చి చదవలేదు. నేను అరీతిగా పరోక్షముగా నెన్నడును యేపనిని చేసియుండలేదు. నేనటుల చేసినచో నేనాశించిన ఫలితమునకే భంగముకలుగును గ్రామములలో నివసించువారు చాలనిరుపేదలుగానుండవలెను. వారు అన్నవస్త్రములకులోటు లేకుండ సుఖముగా జీవింపవలెను. అదియె నేను కోరుచున్నాను. ఇవి రెండు చేకూరినచో నాకు సంపూర్ణమగు సంతృప్తికలుగును. నేను మరల నెప్పుడైన సత్యాగ్రహమును ప్రారంభింపవలసినట్టి అవసరము కలుగునెడల నేను దానిని ప్రత్యేకముగానే ప్రారంభించెదను గాని ఇతరమధ్యముల చాటునుండి ప్రారంభించను, నివిలు అనుపదమును సరిగా గ్రహించి ఆటుల నపవుకొనినచో నిసంశయములన్నియును తొలగిపోవును. నా అత్యధికమగు ఓరిమికలదు. నేను చెప్పినది నిజమేయగునెడల సంశయములన్నియును తొలగగలవు. వాటినితొలగించుటకు నేను మరల పూనుకొనవలసిన అగత్యముండదు.

ప్రశ్న.—,,గ్రామపరిశ్రమల విధానముయొక్క సత్వమును దొరతనమువారు బాగుగా తెలుసుకొని నాకు సహాయముచేసినచో నేను అద్భుతఫలితములను చూపగలను." అని మీరంటిరి. దొరతనమువారు మీకు చేయవలసిన సహాయమెట్టిది: మీకు ధనసహాయము చేయవలెను.

మ:—నాకు ధనసహాయము నవసరములేదు. దొరతనమువారు మనఃపూర్వకముగా నాఉద్యోగమును బలపరచిన చాలును వారిసహాయము యిదే నాకు అవసరమనవలెను.

— —

పశువుల పదేండ్ల సంఖ్యాగణనము

— —

ప్రభుత్వ ప్రకటనశాఖ

— —

మ. ఘ. వ. నిజాం గారి రాష్ట్రములో పదేండ్లకొకసారి పశువులసంఖ్య గణింపబడుచుండును. ఇట్టి నాలుగవ పరిగణనము త్వరలో జరుగగలదు. అప్పుడు రాష్ట్రములో పోషింపబడు నిరుపయోగ పశువులసంఖ్యను తెలుసుకొనుటకు పశువులు వయస్సుమట్టి 3 యేండ్లకు లోబడినపశువులు, వయోవృద్ధినిబడి సంతతివ్యాప్తికే గాని, పాలకే గాని లేక పనిచేయించుటకే గాని ఉపయోగింపబడు పశువులు, అదేవయస్సుగల్గి లేక ఉపయోగింపబడు పశువులు, అదేవయస్సుగల్గి దేనికిని ఉపయోగింపబడని పశువులు అని యీవిధముగ లెక్కించబడును గొర్రెలు మేకలు, గాడిదెలు, కంచరగాడిదెలు, మగ, ఆడుగుఱ్ఱములు. ఏనుగలు యినుపకోళ్ళు నాగళ్ళు ట్రాక్టర్లు, వీనితోడు పంపులు, చెఱకుమరమూతులు యంత్రములు మొదలగు వీటిసంఖ్యయు పరిగణింపబడును. ఈపరిగణనము ౧౯౩౫ జనవరి ౧౫ తారీఖునాడు జరుగును. కాబట్టి ప్రజలు యీవిషయములో ఈపరిగణన వారికి తోడ్పడగలరని ప్రార్థన.

— —

ప్రజారోగ్యమహాసభ

— —

౧౯౩౫ ఫిబ్రవరి ౨౪, ౨౫, ౨౬ తారీఖులలో ప్రజారోగ్యమహాసభ జరుపబడునని అనుకొనుచున్నారు.

— —

నిజాంరాష్ట్రము, వెట్టిచాకరి

(సి. యస్. ఆర్.)

వెట్టిచాకరిపద్ధతి భారతదేశములో చాలపురాతనమైనది. దీనివలన చాలబీదజనులే నష్టపడుచున్నారు. ముఖ్యముగా హరిజనులు. ఈపద్ధతినిరూపుమాపేభాధ్యత యువకులయందు ముఖ్యముగా విద్యావంతులగు యువకులయందు ఉన్నది.

మ.రా. శ్రీ. యస్. అయ్యంగారు తమ నైజాంరాష్ట్ర జనుల ఆర్థికస్థితినివేదికయందు వెట్టిపద్ధతులవలన లాభముపొందువారిని రెండు తెగలుగ విభాగించియున్నారు. (౧) ప్రభుత్వఉద్యోగులు (౨) దేశముఖులు, దేశపాండ్యాలు వతనుదారులు దొరలని పిలువబడువారు.

ప్రభుత్వఉద్యోగులు తామపల్లెటూళ్లయందు దౌరా చేయునప్పుడు బీదరైతులనో ఆనేకవిధములు ఉచితముగా సేవచేయించుకొందురు. ఇది దయాళువులగు శ్రీప్రభువుగారి సంకల్పమునకు విరుద్ధము. బేగారిచట్టమునందు గ్రామబలోతా దారిపనికి బదులుయిచ్చుడబ్బు నిర్ణయింపబడినది. మన సర్కారు ఆఫీసరులు యిట్టిచట్టమును క్రియాస్వరూపములో పెట్టుదురుగాక!

ఇంకరెండవతెరగతివానిని గురించి విచారింతము. వీరు తమ అధికారము, ఉన్నతస్థితి, సంపత్తులవలన గ్రామజనులతో ఉచితముగాపని చేయించుకొనుట తానెత్తుకొంటిరని వారికడ్డనుండి డబ్బుకూడలాగుటకు యేలాటిలోపము చేయరు. ఈమహాశయులు తమస్వయపోషణపనికి ప్రతిదినము హరిజనులను ఆరకలు నడిపించుటకు ఉపయోగింతురు. ఉచితముగా ప్రయాణాలుకూడవీరలవల్లనేచేయబడును. హరిజను మాదిగవారు ప్రతిసంవత్సరము కొన్నిగొర్లను గ్రుడ్లనిచ్చెదరు.

కాపులు మొదలగువ్యవసాయకులు వెట్టిచాకిరిపద్ధతిచే చాలపీడింపబడుచున్నారు. వీరలుసర్కారు ఉద్యోగస్థులకును దేశముఖ, దేశపాండ్యాలకును ఉచితముగా బండ్లనిచ్చెదరు కొన్నిచోట్ల వీరలు తమ నాగండ్లచే దొరలయొక్క భూమి కొంతభాగము సేద్యముచేయవలెను. ఈబీదజనులుతమ కృషికఫలితము పొందుటకుబదులు,జమాబందివ్యయములవిషయమువారి స్వంతమువిషయము, సర్కారీపన్నుతో కొంతడబ్బుగా మాధ్యోగులకు చెల్లింతురు. మనదేశములోయీపద్ధతి ప్రబలియుండని గ్రామములు చాలతక్కువ సర్వసాధారణముగ హెచ్చుగా హీనస్థితిలోనున్న పల్లెటూళ్ల ప్రజలకష్టములను మితిమీరేను, ఇచ్చట పన్నుఆరకలు, జమాబంది ఖర్చులుగాక, మామూలుగా వాల్లనూపాయలు చెల్లింపుగా. ఇంకొకసొకటి లేకరెండు రూపాయలు పట్టుకొనును, కొరటి కరణాలకును మిగిలినది దేశముఖులకు, ప్రతిచోట స్థానికపరిస్థితులనుబట్టియిది మార్పు చెందుచుండును జగిత్యాల తాలూకాలో చాలగ్రామములు యీతరగతిలో చేరినవని తెలుపుటకు చాలవిచారించుచున్నాను.

ఖమ్మముమెట్టులో పమావేశముయినతృతీయాంధ్రసభలో మెంబరు తరఫారపన్నులు జాగీరులలో నే ప్రబలియున్నట్లు తెలుపుచు దానిని రద్దుచేయుటకై ఒకతీర్మానము ప్రవేశపెట్టబడెను. ఈమహాచారము జాగీరు,ముఖ్యాలలో నే గాక ఖాల్సాగ్రామాదులలో ప్రత్యేకముగా తాలూకా, జిల్లాల మంచి దూరముగానున్న పల్లెలలో ప్రబలియున్నది. పద్మశాలీలు కూడా, యితరులతోబీదికిబడియే యున్నారు. వీరలు ప్రతిమగ్గము వొక్కొంటికి వొకటి రెండుకొళ్లను గ్రుడ్లను దొరలకిచ్చెదరు ప్రభుత్వోద్యోగులు, పల్లెటూళ్లకు సర్కారిపనిమీద వచ్చినప్పుడున్ను, ప్రజలకష్టములు తొలగించుటకు వచ్చినప్పుడున్ను వీరలు శాలీలనుంచి తమభాగము కోళ్లుగుడ్లను స్వీకరింతురు. వేరే,వీరు ప్రతిమగ్గముకు కొంతడబ్బుకూడలాగుదురు ఇవితన్నియు పైనూచింపబడినరీతిగా స్థానిక పరిస్థితులనుబట్టి మార్పు చెందుచున్నవి.

ఇకమనము యాదవజనులనుగూర్చి చర్చించెదము. వీరే భారతదేశమునకుఆధారము వీరలనుకూడ యీదురాచారపిశాచము బాధించుచున్నది. వీరుగ్రామమును దొరలకు. ప్రభుత్వోద్యోగులకును మేకలను; గొర్రెలను ఉచితముగా నిచ్చెదరు. వేరే, వీరలు స్థానికదేశముఖులు మొదలగు వారలకు వారిభూములలో యేలాటిడబ్బుతీసుకొకనే మందలు పెట్టుదురు. మహామూర్ఖగ్రామాదులలో వీరుపడుకష్టముఅకు పరిమితిలేదు. ప్రభుత్వమువారు మహామూరఆడవి (Reserud Forest) లోనికి మేకలుపొవుటఅపివేసినారు ఈఆటంకము ప్రభుత్వ ఉద్యోగులకు లాభకరమైనది దీనిని ప్రభువుగారి అరణ్యములు వృద్ధిచెందించుటకుబదులు బీదజనులనుండి డబ్బులాగుటకుపయోగింతురు ప్రభుత్వమువారు దీనినిగురించి సరియగు పరిశోధనజరిపెదరుగాక!

ఇదివరకు ప్రతిశాఖవారు వెట్టిచాకిరిపద్ధతివలన ప్రతిదినమనుభవించుచున్నకష్టములను వివరించియున్నాము. ఇక ఈపద్ధతిదాల్చు అసాధారణరూపములువర్ణింతము. ఇదిలగ్నముపన్ను, బూడిదపన్ను మొదలగునామములతో వాడబడును. గ్రామము దేశముఖులు, దేశపాండ్యాలు, పటేండ్లువారియింట్లో పెండ్లిజరుగునప్పుడు, చాలగొప్పయేర్పాట్లుచేసి అధికడబ్బు వ్యయపరిచెదరు వారిస్వంతడబ్బువ్యయమయితెయొవరికినియే ఆక్షేపణావుండదుకాని కొనియాడబ్బంతయు బీదజనులనుండి చందారూపకముగాలాగబడును ఈసందర్భమునవొకవిద్యావంతుడగుజమీందారుని ఉదహరణజ్ఞాపకమునకువస్తుంది. వీరు తమగృహములో వొకశుభకార్యముజరుగుసమయములో బీదరైతులనుంచిడబ్బు, మీతప్రోగుచేసిరి. పద్మశాలీలనుంచి కోళ్లు. గ్రుడ్లుప్రోగుచేయప్రయత్నించిరి. ఇకవేరేవృత్తివారినుంచి వారుచేయుపనులనుచితముగా చేయించుకొనిరి. అహా! యిది యెంతవిచారమైనవిషయము! యీధనికుడు తనకిచ్చినడబ్బుతోతృప్తిచెందక, బీదజనులకుతినడబ్బువలన సహాయముచేయుటకుబదులు, వారలనుంచి డబ్బులాగ ప్రయత్నములు చేయుచు, తమసంతోషమునుయు వారిదుఃఖసమయముగామార్చుచున్నాడు. సర్వేశ్వరుడు తొందరగా యిటువంటివారికి జ్ఞానమునొసంగుగాక.

మనము యింతవరకు రోగమును దాని చిహ్నములను గురించివిచారించితిమి ఇప్పుడు దీనినినిర్మూలించు పద్ధతులగూర్చిఆలోచింపవలెను. యీసంస్కారమునకు దానిప్రచారమునకు విద్యఆత్యవసరము. యువకులు ముఖ్యముగావిద్యావంతులు విద్యప్రచారముతోకూడ యీదురాచారమును తొలగించుప్రయత్నములుసలుపవలెను. దీనివిషయము వొకకమిటీ నిర్మరచి దానిశాఖలు ప్రతిజిల్లాయందు, తాలూకాలయందు ఉంచవలెను. గ్రామములలోకూడ శాఖలేర్పరచుట చాలమంచిది. దేశాభిమానులగు కొందరువ్యాయవాదులు కూడా యీవిషయమువిచితముగా పనిచేయుట కొప్పుకొందురు. విద్యార్థులు తమసెలవుదినములలో చాలవరకుదీనివిషయము ప్రచారముసల్పినిర్మూలించుటకు ప్రయత్నింతురుగాక! యీ విషయమున జానాకు, నైజాదేశపు యువకులు మార్గదర్శకులుగా నుందురు.

సంగ్లీసంస్థానములో స్వరాజ్యదిన నిషేధము

సంగ్లీ, జనవరి ౨౮ —

పూర్ణస్వరాజ్యదినమున జరుపబూనెదనవియు, తీర్మాన ము(ప్రతులు నిషిద్ధములనియును సంగ్లి తాలూకా కాంగ్రెసు కమిటీకి పోలీసుషు స్నెప్క్టరుమూలమున నగర మేజస్ట్రీటు తెలియపరచెను

సంస్థానప్రభువులకు బిగింపు సలహా

లార్డు రోథర్మియరు గారి తంతి

లండన్ జనవరి ౨౮:—

నేడు డెయిలీమెయిలు(వ్రాసిన ప్రధానవ్యాసమునుండి కొన్ని సంగతులను సంగ్రహముగ మరల రోథర్మియరు ప్రభువు సంస్థానాధీశ్వరులకు పంపెను. అందిట్లు వ్రాయబడెను. ఇండియా(ప్రభుత్వము జాప్రలతో అకు ంటెంటచే లోబడక సంస్థానాధీశ్వరులు ఆజ్ఞాగతక ప్రవర్తించుటచే వారయతమువి వేళము అను వెల్లడించుచున్నారు.

భారతసమస్యనుగూర్చి బ్రిటిషుజాతి వనను ఆలోచనను నవమార్గమునగాంచుచున్నది: సంస్థానాధీశ్వరులు ప్రస్తుతమందున్న తమ ప్రతిపత్తిని విడువకండి అదియే ఉండకలెనని పట్టుదలవలాపికోని వారంతయును ఇచటచాలమంది ఓటుచేయుచున్నారు. సంస్థానాధీశ్వరులతరఫున ఎక్కువమందిఓటుచేతురు. పురుశ్వేతపత్రముననెంతమాత్రము లాబపరాదని కృతనిశ్చయులైరి, సంస్థానాధీశ్వరులమాన్యులు వారిడొన్నత్యము మరింతబలపడును. వాటికెట్టిభంగముండదెను.

కాంగ్రెసు ప్రచారకుడు వీధులూడ్చుపనికి పూనుకొనుట

బాబు కృష్ణమోహన చంద్రలను కాంగ్రెసు ప్రచారకుడు కలకత్తామునిసిపాలిటీ క్రింద వీధులూడ్చుపనిలో చేరినాడు. ఆయనజీతము రూ. ౧౦ లు మేనాతగ్గకపారిశుద్ధ్యమును చేర్పుటకై ఆయనయందుకు పూనుకొనినాడట.

తెనాలి తాలూకా విశ్వబ్రాహ్మణ యువజన మహాసభ.

తెనాలి.జనవరి ౨౦:—

బ్రి॥ యం. భార్గవ, బి. కాం. యల్. యల్. బి. గారి అధ్యక్షతక్రింద పైసభ ప్రథమసమావేశము తెనాలిలో ౧౯ వ తేదీ సాయంకాలము జరుపబడెను. అధ్యక్షులు తమయుపన్యాసము ఆంగ్లము నందే యొనంగిరి.

అధ్యక్షులు సంఘసేవ దేశసేవయే ప్రాథాన్య విషయముగా తెలిపి ఈ ప్రాంతపు కొన్నికులు పరిస్థితులను సొంతముగా తెలిసికొనుటకుగాను దక్షిణదేశము వచ్చితినని మరియు ప్రస్తుత సమావేశము విశ్వబ్రాహ్మణ యువజనులకే యగుటచే వారికి సంబంధించిన విషయములుమాత్రమే చెప్పదలచితి ననిరి. ఈ ప్రాంతవిశ్వబ్రాహ్మణ సంఘమొక్క దౌర్భాగ్యస్థితికి కాకుంతయు విచారపడుచుంటిమనియు, సాంఘికసమస్య మొక్కటే ప్రస్తుతసాంఘిక బలహీనస్థితికి కారణము కాదనియు, దీనితోపాటు వ్యవసాయమునరాదరణ కూడ బాధ్యత వహించవలసి యుండునినియు చెప్పిరి. పూర్వము మనదేశపు సౌభాగ్యము శిల్పి కళిమీదనే భారమగుకు ఆధారపడియుండెననియు, అట్టి ప్రపంచమున కంతకును నాగరికత నేర్పగల అట్టి ప్రసిద్ధ కళోపాసకులైన ఈ విశ్వబ్రాహ్మణకులజుల అధఃపతనమే దేశ దాస్యమునకు మొదలనియు దేశకళ్యాణ సౌభాగ్య మూర్తి మహాత్మగాంధిగారు గ్రామ పునర్నిర్మాణ సంఘమే మరల ఈ జాత్యభ్యున్నతికి తోడుపడగల దనియు హెచ్చరించిరి.

ఏమనగా కొలగాని ఉంటికలామల మానిసాను దాలుకి భాగ్యోన్నతికి నిర్మాణకార్యక్రమమును వెంటనే ఆచరణకు తెచ్చి ప్రభుత్వమువారి శాశ్వతమైన ఆదరణ కంటె ఫలితమెక్కువ గాగల ప్రజాదరణమే ముఖ్యమనియు దానిసంపాదించుట కేసంఘము తెల్లను సర్వశక్తుల నుపయోగించ వలసినదిగా ప్రోత్సాహముచేయుచు ఆమె గంభీరోపన్యాసమును ముగించిరి.

అల్పాహారపుబిందు తదుపరి సభికు లెల్లరు మరల సమావేశమై కొన్ని తీర్మానముల నామోదించిరి.

కరువులో సంగ్లీప్రభువు సహాయము

సంగ్లీసంస్థానములో పెట్టిత లకాలో కవ పుపరిస్థితు

[illegible]

ఎక్కరములు శిక్ష్యముచేయవలసినదనియు, ఆ ఈమ్మి రెడెకరము కేవలముల్లి కృశిసాయకులు చాలనష్టమనుభవించినారనియు, యీసారి అతికొన్ని గ్రామములలో దూపాయలో కె అణాలు మాత్రమే పంటపండెననియుచెప్పిరి ఇందువల్లగ్రామస్థులు తమతమభూములను వదలిపోయిరట. సంగ్లీదర్బారయీకష్టమ్ముపాంతములలో సహాయముచేయుటకు ఒక కమిటీనియేర్పరచినది యీకమిటీకి రైతులకు తకావియిణములను, యితరవిధములసహాయమును ఒసగుచున్నది

ప్రకటన

ఇందుమూలమున అందరికి తెలియజేయుట యేమనగా నేను మహారాజబహద్దర్ సర్ కృష్ణప్రసాద్ గారి యేస్టేటులోనున్న కొత్తూరి గ్రామ కాపురస్థులగు శ్రీనారాయణప్రసాదుగారి పుత్రికను. నేనుకొన్ని సంవత్సరములనుంచి అశక్తురాలనగుటచే నాభర్త అయిన శ్రీయుత అంబాప్రసాద్ మంసాబాదు (వయస్సు ౨౫)గారికి చాల శ్రమ కిలుగుచుండెను. యిదివరకు యెన్నియో వుపచారములు చేయించిరి. కాని నాశరీరము నెమ్మది కాలేదు. ఒకరోజువారు నాతో తనయొక్క శ్రమను వెల్లడించిరి. స్పష్టముగ జెప్పకున్నను నాకుమాత్రము నాభర్త వేరొకవివాహముచేయ నిశ్చయించినారని తెలిసినది. వేరింటిబాలికను వివాహము చేసుకొన్నచో నాకుచాల యిబ్బందికలుగగలదనియు, నాయొక్కసోదరినే వీరు వివాహమైనచో నాకుచాల సుఖమువుండగలదని యోచించి నేను నాతలిదండ్రులతో యీసంగతి వెల్లడించితిని. వారునాసోదరినియ నమ్మతించిరికాని మేము యిదివరకు వేరేవాండ్లకు పిల్లనుయివ్వ నిశ్చయించినారము కనుక పిల్లనుతీసుకవెళ్లి లగ్నముచేయగలందులకై అనుజ్ఞనిచ్చిరి. అంతనేను నాసోదరిని వెంటనిడుకొనివచ్చి మార్గశిరబ॥ సప్తమి గురువారమున మంసాబాదుసమీపమునవుండే ఖోకర్ గూడ దేవాలయములో నాభర్తకును మరియునాసహోదరియగు చి॥ అనసూయాబాయికిని లగ్నముచేయించితిని. పిదప ౭_౫ రోజులకు నాతలిదండ్రులువచ్చి పిల్లను సంతోషముతో వారి స్వగ్రామమునకు తోలుకపోయిరి. అక్కడికివెళ్లినతరువాత వారికి పిల్లవయిన యేమి ఆభరణాములు యెక్కువగా పెట్టలేదని దురుద్దేశము కలిగి లగ్నముకాలేదని అందరితో వెల్లడిచేసుకుంటు శికింద్రాబాదులో వేరేబంధువులలో వివాహముచేయ నిశ్చయించుచున్నారనియు వినియున్నాను. యిదిన్యాయమా అన్యాయమా వాఠకులే గ్రహింతురుగాక!

నాభర్త యీవిషయములో భానూన్ప్రకారము దావాచేసినయెడల నాతలిదండ్రులును మరియుపిల్లను రెండవవివాహము చేసుకొనువారును వుభయులుకూడ మాకులగ్నములో యేమి వ్యయమైనదో దానికిని మరియు యిటువంటి అన్యాయము చేసినందునకు బాధ్యులగుదురని ఇందుమూలమున హెచ్చరించుచున్నాను. పరమాత్ముడు నాతలిదండ్రులుయిటువంటిఅన్యాయమును వొడిగట్టుకోక న్యాయమునే అనుసరించునటుచేయుగాక అని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

మంసాబాద్ పుష్యబ॥౬ శుక్రవారము } రుక్మాబాయి జవుజే అంబాప్రసాద్

[illegible]

బొంబాయి ప్రభుత్వము పొరపాటు

౧౯౩౦ వ సం జూలై నెల ౨౮ వ తేదిన ప్రచురింపబడిన "కృష్ణాపత్రిక"యొక్క కాపీలన్నిటిని ప్రభుత్వము జప్తు పరచుకొనవలసినదని బొంబాయి ప్రభుత్వము ప్రకటించినది ఆదినకృష్ణాపత్రికలో "శాంతియుత సహాయనిరాకరణ రహస్యములలోని మార్పు" అను శీర్షికక్రింద ఒకవ్యాసము వ్రాయబడియుండెను. అదేదినకల కృష్ణాపత్రిక మాత్రముగాక అవ్యాసముయొక్క పారాగ్రాఫులను గాని, పునర్ముద్రణను గాని కలిగియున్న ప్రచురణములన్ని బొంబాయి ప్రభుత్వము స్వాధీనము చేసికొనెను.

మ. ఘ. వ. నిజాంసంస్థానపు రైల్వే

ప్రకటన

౧౯౩౫ ఫిబ్రవరి ౧ వ తేది శుక్రవారము మొదలుకొని సికింద్రాబాదుకును పర్లి-వైజ్నాథ్ కును మధ్యనడచు నెం. ౯రు ఎగువబండియొక్కయు నెం. ౧౦రు దిగువబండియొక్కయు,వికారాబాదుకును మొహమ్మదాబాదు—బీదరుకును మధ్యనడచు నెం. ౨౧ ఎగువబండి యొక్కయు నెం- ౨౨రు దిగువబండియొక్కయు రాకపోకల కాలవివరములలో క్రిందసూచింపబడినమారులు అమలుకురాగలవు.

౯ ఎగువప్యాసెంజరు

	గం. ని.	
సికింద్రాబాదు	రా. ౭—౨౫	
నాంపల్లి	రా. ౭—౪౧	
	పో. ౭—౫౭	౨౧ ఎగు
వికారాబాదు	రా. ౧౦—౨౧	మిక్సెడు
	పో. ౧౦—౩౧	౧౫—౩.
మహమ్మదాబాద్ బీదరు	రా.౧౩—౨౭	౧౮—౫
	మిక్సెడు	
	పో.౧౩—౫౦	
పర్లి వైజ్నాథ్	రా.౨౧—౨౫	

నెం. ౧౦ దిగువ మిక్సెడుబండి

పర్లి—వైజ్నాథ్	పో. ౭—౧౦	౨౨ దిగు
మహమ్మదాబాద బీదర్	రా: ౧౫—౨౫	మిక్సెడు
	పో. ౧౫—౪౦	౧౦—౨౦
వికారాబాదు	రా. ౧౮—౫౭	౧౩—౫౨
	పో. ౧౯—౩౬	
హైద్రాబాదు(ద)	రా. ౨౧—౪౪	
	పో. ౨౧—౫౪	

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు(ద) ౨౨ జనవరి ౧౯౩౫ } ఎచ్. ఇ. విలియంస్, చీఫ్ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంట్

కొన్ని అంకెలు

మనము — మంది

చావులు—వెయ్యింటికి

హిందూస్థానములో		౨౪
ఇంగ్లాండు	,,	౧౨
ఫ్రాన్సు	,,	౧౫
జర్మని	,,	౧౧
అమెరికా	,,	౧౧
జపాను		౧౮

చచ్చుటలో మనమే ముందంజవేసినాము.

పుట్టుకలు—వెయ్యింటికి

హిందూస్థానములో		౩౩
ఇంగ్లాండు	,,	౧౬
ఫ్రాన్సు	,,	౧౭
జర్మని	,,	౧౭
అమెరికా	,,	౧౯
జపాను	,,	౩౨

పుట్టుటలో కూడ మనదే పైచేయి

ఆయుర్దాయము

హిందూస్థానములో		౨౨½	సంవత్సరములు
ఇంగ్లాండు	,,	౫౭½	,,
ఫ్రాన్సు	,,	౫౦½	,,
జర్మని	,,	౪౯	,,
అమెరికా	,,	౫౬½	,,
జపాను	,,	౪౪½	,,

యమునికొలువులో మనదే మొదటిహాజరీ!

గ్రామములో నివసించువారు			నగరములలో	
హిందూస్థానములో	౮౯ ప్రతిశతి		౧౧ ప్రతిశతి	
ఇంగ్లాండులో	౨౦	,,	౮౦	,,
జర్మని	౩౮	,,	౬౨	,,
ఫ్రాన్సు	౫౦	,,	౫౦	,,
అమెరికా	౪౩	,,	౫౭	,,
కనడా	౪౬	,,	౫౪	,,
జపాను	౪౪	,,	౫౬	,,

..కంట్రీ''లమంటే మనమే అని అర్థము

విద్యావంతులు

హిందూస్థానములో	౮	ప్రతిశతి
ఇంగ్లాండులో	౯౨½	,,
ఫ్రాన్సు	౯౭½	,,
జర్మని	౯౯	,,
అమెరికా	౯౬	,,
ఆస్ట్రేలియా	౯౮	,,
జపాను	౯౬	,,
రష్యా	౯౦	,,

ఇందులో మనతో పోటీకి నిలిచినవారేలేరు!

విద్యపైనఖర్చు—ప్రతివిద్యార్థిపై సాలుకు

హిందూస్థానములో	౨౨	రూ.
జపానులో	౫౮	,,
ఇంగ్లాండులో	౧౭౨	,,
కనడా	౧౯౯	,,
అమెరికా	౨౭౫	,,
రష్యా	౧౫౮	,,

వ్యర్థవ్యయము చేయని బుద్ధిమంతులము మనమే!

పత్రికలు ప్రతికోటి జనసంఖ్యకు

హిందూస్థానములో		౧౬
అమెరికా	,,	౧౭౮
జపాను	,,	౧౫౫
కనడా	,,	౧౮౫
రష్యా	,,	౧౦౫

పత్రికలతో మనకేమి కడుపునిండునుకనుకా?

వ్యవసాయమువల్ల ప్రతిమనిషిఆదాయము

హిందూస్థానములో		౫౫ రూ.
జపాను	,,	౨౭౧ ,,
జర్మని	,,	౬౧౪ ,,
ఫ్రాన్సు	,,	౬౩౬ ,,
ఇంగ్లాండు	,,	౧౫౯౨ ,,
కనడా	,,	౧౨౬౮ ,,
అమెరికా	,,	౨౦౫౮ ,,

వ్యవసాయమువలన లాభము లేదనే మనవిద్యావంతులు సర్కారునౌకరీలకై ప్రాణాలర్పించుచున్నారు.

ప్రభుత్వాదాయము

హిందూస్థానము	౧౩౦	కోట్లు
ఇంగ్లాండు	౧౩౩౪	,,
అమెరికా	౨౩౩౨	కోట్లు
కనడా	౨౦౫	
జపాను	౪౫౯	,,

మనదే ఆదాయము తక్కువనే యేటేట క్రొత్తక్రొత్త పన్నులు తగులుచున్నవి

("వైదికధర్మ''ను అనుసరించి వ్రాయునైనది)

గుంటూరుమండల రాజకీయసభ

గుంటూరులో యీనెల ౨౧వతేదీని జరిగిన గుంటూరుమండల కాంగ్రెసుసంఘ సమావేశమున గుంటూరులో ఫిబ్రవరి ౯,౧౦ తేదీలందు గుంటూరుమండల రాజకీయసభ జరుపుటకును, అప్పుడే స్వదేశీ పారిశ్రామిక ప్రదర్శనములు గూడ జరుపుటకును తీర్మానింపబడెను. అరోజులలోనే రాష్ట్రీయ పురపాలక సంఘసమావేశముల జరుపుటకుకూడ గుంటూరు పురపాలకసంఘము తీర్మానించియుండెను. ఇంతియుగాక ఆంధ్రరాష్ట్రీయ సామ్యవాదుల సంఘసభ; ఆంధ్రవ్యాయామసంఘసభ హిందూమహాసభ; గోరక్షణసభ; ఆంధ్రరాష్ట్రీయ కళావంతులసభ, రాష్ట్రీయ పత్రికారచయితలసభ; కార్మిక; కిసను; గానసభలుగూడ ఆకాలమునే జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి ప్రత్యేకముగ ప్రదర్శనముకొరకు ౭౦ పెద్దశాలలతో విశాలమందిరము నిర్మింపబడుచున్నది ప్రదర్శనము పదిరోజులు జరుగును. చిత్రప్రదర్శకులకు తగినబహుమతు లీయబడును.

బొంబాయి మ్యునిసిపలు ఎన్నికలు

౨౬ గురు కాంగ్రెసువాదుల గెలుపు

బొంబాయి నగరమ్యునిసిపలు ఎన్నికఫలితములు చాల వింతగానున్నవి. కయుర్సీ; దేశముఖ్ గారు ఎన్నుకొనబడకపోవుట చాలఆశ్చర్యకరముగా నున్నది. ౫ గురు స్త్రీలు నిలిచిరి ౪ గురు ఎన్నుకొనబడిరి. ౩౨ మంది కాంగ్రెసువాదులు నిలిచిరి. ౨౬ గురు ఎన్నుకొనబడిరి. సోషలిస్టు పక్షమువారగు మసాని; యూసఫ్; మెహరాలీ; అలీబహాదూర్ ఖాన్ గారు గెలిచిరి. గెలుపందిన కాంగ్రెసువారిలో నారిమెన్ మున్షీ; మూలాజీ; కరోర్కదాను; నాగేదాస్; టి. మాస్టర్; ఎస్ కె. పటేల్; బక్కేకర్ భూసాల్ గార్లు గలరు.

తిరువాన్కూరు లోనసభ

త్రివాండ్రం; జనవరి ౨౩:—

తిరువాన్కూరు అసెంబ్లీలో తిరువాన్కూరు కంపెనీ ఖానూను సవరణబిల్లు ఆమోదింపబడి చట్టమయ్యెను. నాగర్ కోయిల్ మ్యునిసిపలు సరిహద్దులలో సిటీకరు .. లేసండిచ్చే యువిషయమై చర్చించబడెను. ప్రభుత్వము వారట్లు చేయుటకు అంగీకరించిరి.

తరువాత హెచ్చుపారాని జర్యాయర్ లో సిరులేకుండువిషయమై చర్చించుటకు అధ్యక్షులగు దివాన్ గారు సమ్మతించలేదు. ఇంకొక సందర్భమున సీవిషయము సమగ్రముగా చర్చింపబడెనని చెప్పిరి.

జిన్నా—దిగంబరుల వకీలు

మేవారుసంస్థానములో ధూలేవ్రలో ఒకదేవాలయముపై జెండాస్థాపించువిషయమున దిగంబరజైనులకును, శ్వేతాంబరజైనులకును వివాదముజనించగా, ఉదయపూరు దర్బారువారు ఆవివాదమునుపరిష్కరించుటకై ప్రత్యేకముగ నొకచిన్న సంఘమునుయేర్పరచి నియోజించినారు. వివాదముయొక్క ఉభయపక్షములవారును ఇండియాదేశములో సుప్రసిద్ధులగు న్యాయవాదవృత్తిప్రవీణులనుకొరణుజొచ్చుచున్నారు. అందులో యం ఏ. జిన్నా గారు దిగంబరజైనులపక్షమున వాదించుటకు నియోజించుకొనబడినారు.

*   *   *   *   *

వితంతువులు కుంకుమధరించుట

సంక్రాంతినాటి సంస్కరణము

మకరసంక్రాంతినాడు అకోలాలో అనేకవితంతువులు స్వామినారాయణమందిరములోచేరి ఫాలములయందు కుంకుమధరించిరి, సనాతనులు యొంతప్రతికూలముగా నున్నను లెక్కచేయక సంస్కర్తలు సంక్రాంతికి అనేకవారములకు ముందునుండియే యిట్టిసంస్కరణమునకై ప్రచారముచేయుచుండిరి తుదకు ఆ ప్రచారము ఫలవంతమైనది మర్గాబాయిజోషీ అనువామెయు, కాంగ్రెసులో చేరిన ఒక బాలికయు తంతువున్ను దీనినంతటికిని తోడ్పాటు చూపిరట

*   *   *   *   *

ఇండియాలో విమాన టప్పా యెందుకో తెలియునా?

ఇండియాలో కొంతకాలమునుండి ఆకాశవిమానములు టప్పాకై విశేషముగవాడబడుచున్నవి. దీనివల్ల బ్రిటిషువారికి లాభముగనుపించుడు. ఈవిమానటప్పాలను విశేషముగ వాడుటవలన మనకుయెక్కువగ విమానములుకావలసివచ్చును. అవి యిక్కడతయారుకావు. బ్రిటిషుదేశములో తయారగును కాబట్టిఇక్కడికి అనేకములైనఆర్డరులను పంపవలసి వచ్చినది. క్రొత్తవిమానములకై ౧౦౦౦౦౦౦ పౌనులవరకు ఆర్డరు బ్రిటిషు విమానపారిశ్రామికులకువచ్చినవట. ఇండియాలో ముప్పాతిక మందిజనమునకు భోజనమేఒకపూటయుండి మరియొక పూట లేకుండ యీవిమానములు అవసరమైనంత వ్యాపారమేమిగలదు? వాస్తవముగలేనేలేదు. బ్రిటిషుప్రభుత్వమువారిపాలనలో మనదేశమందు విమానటప్పాలను ముఖ్యోద్దేశము బ్రిటిషువారివిమానపరిశ్రమకు పని కల్పించుటయే యని అనుమానింపవచ్చును.

ఏలూరు పురపాలకసంఘమునకు రేడియో

౧౯౩౫-౩౬ సంవత్సరపు ఆదాయవ్యయముల అంచనాను పరిశీలించి నిర్ణయించుటకై ఏలూరు పురపాలకసంఘ ప్రత్యేక సమావేశమొకటి ౧౯౩౫ జనవరి ౨౨తేది సాయంత్రము ౫ గంటలకు జరిగెను. బడ్జెటునూచనల చేయుటకు నియమింపబడిన యుపసంఘమువారు పురమందు గడియారపు స్తంభము నొకదానిని, పురపాలక సంఘ భవనమున రేడియో యంత్రస్థాపనమునకును ౫౦౦౦ మంజూరు చేయవలయునని సూచించుచూ, ఈపనులు క్రిందటి సంవత్సరము జరుపుటకు బడ్జెటులో ఏర్పాటుచేయబడి యుండినను ఇంతవరకు జరుగనందున, ఇప్పుడైనవెంటనే జరుపనిశ్చయింప వలెననిసూచించిరి. కౌన్సిలువారు సూచన నంగీకరించిరి.

తూర్పు గోదావరి జిల్లా ప్రథమ శైవ మహాసభ

౬ జనవరి ౧౯౩౫ సం॥ ఉదయం రామచంద్రపురం తాలూ వెటపూడి గ్రామంలో శైవ మహాసభ జరిగినది. ఆమోదింపబడిన తీర్మానములలో క్రిందివి ముఖ్యములు.

౧. శైవమతమునుగురించి తెలుసుకొనవలెనంటే ప్రతి బాలబాలికలకు నిర్బంధ ప్రాథమికవిద్యప్రోత్సహించవలెను.

౨. మతగురువులుగారి అర్హతలు గలిగినవానినే ఆదరించవలెనుగాని వంశపారంపర్యా వచ్చు అవస్థవకు అర్హతయివ్వకూడదు.

౩. వివాహకాలమందు కట్నములు వగైరాలు లేకుండా ప్రోత్సహించవలెను.

౪. శైవులు శారదాచట్టప్రకారము వివాహములు జరుపుటకు ప్రోత్సహించవలెను.

౫. మనదేశీయులందరు మనము నేసేబట్టలనేకొని వాడునట్లు ప్రోత్సహించవలెను.

౬. కోడిపందెములు, జూదములు, మధుమాంసభక్షణములు మొదలగుదురాచారములను విసర్జించి సంఘముల సెల్లరను సదాచారము నవలంబించునట్లు ప్రోత్సహించవలెను.

౭. సంఘాభివృద్ధికిని. బాలురవిద్యాభివృద్ధికిని నుపయోగించునిమిత్తము వివాహాదిశుభకార్యములలో మనవర్గములందరు వారివారిశక్త్యనుసారం కొంతసొమ్ము చందాపూర్వకముగా నిచ్చుటకై ప్రయత్నించవలెను.

౮. ఆంధ్రదేశములో లింగాయతులలో వెనుకబడియున్న జంగములను, గర్ల భక్తులను గవర్నమెంటువారు షెడ్యూలుక్లాసులోచేర్చమని యీసభవారు కోరుచున్నారు.

౯. తూర్పుగోదావరిజిల్లా ద్వితీయశైవ మహాసభ వచ్చే సంవత్సరం యీతాలూకాలోనే వెటపూడి జరుపుటకు యీఊరివారు ఆహ్వానించుచున్నారు.

[ఆంధ్రపత్రిక]

కల్లు నిషేధ శాసనము

కల్లువస్తువులను నిరోధించుటకుగాను మదరాసు రాష్ట్రప్రధానమంత్రి బొబ్బిలిరాజాగారిచే మద్రాసుశాసనసభలో ఈ జనవరి ౨౩వ తేది ప్రవేశపెట్టబడిన తీర్మానము ఏకగ్రీవముగ నామోదింపబడెను.

క్రైస్తవమతమునుండి ఆర్యమతమునకు శుద్ధి

తెనాలి తాలూకా సీతనపల్లి గ్రామములో నీలి యాం మిషనుకు చెందిన నాలుగు కుటుంబములలోని పందొమ్మండుగురు క్రైస్తవులు శ్రీయుత పంగులూరి వెంకయ్యగారిచే నిన్న జరిగిన ఆర్యసమాజపద్ధతుల ననుసరించి శుద్ధిసంస్కారము గావించి హిందూమతములోనికి చేర్చుకొనబడిరి. వీరింతవరకు గుంటూరు లోని ఆంధ్రశుద్ధసంఘముపక్షమున గతసంవత్సరములో ఆరు కుటుంబములలోని ఇరువది క్రైస్తవులను, శామ్యుప్రత్యేకించి యీసంవత్సరంపై వారిని హిందూమతములోనికి చేర్చిరి. వీరుసంఘముపక్షమున ప్రస్తుతము పనిచేయుటలేదు గాన, ఆంధ్రదేశములోని ఏప్రాంతమునకైనను భక్త్యభిప్రాయులచే పిలువబడి వచ్చి శుద్ధి సంస్కారము చేయుటకు సంసిద్ధులయి యున్నారు.

తృతీయ కృష్ణామండలి నిత్యవైష్ణవ సాంఘిక మహాజన సభ

తృతీయకృష్ణామండలి నిత్యవైష్ణవ సాంఘికమహాజనసభను, తెనాలి తాలూకా సీతనపల్లిగ్రామములో రానున్న మార్చి నెల తేదీన జరిపించు సందర్భమున ఆహ్వానసంఘము నేర్పాటుచేయుటకుగాను నిన్న జరిగినది సీతనపల్లి గ్రామములో శ్రీయుత చందూరి క్రిష్ణయ్యగారి ఆధిపత్యమున నిత్య వైష్ణవుల సమావేశము జరిగెను. ఆహ్వానసంఘమేర్పడెను. మహాసభలో నిత్యవైష్ణవసంఘ క్షేమమునకు, అభివృద్ధికొరకు, సాంఘిక, ఆర్థిక, నైతిక, మత, విద్యావిషయములగూర్చి చర్చింపబడును. జిల్లాలోని ప్రతిగ్రామమునుండియు ప్రతినిధులఁబంపి యీసభాకార్యములనిమిత్తము ధనసహాయము చేసియు, సభావిజయమునకు తోడ్పడ ఆహ్వానసంఘమువారు విజ్ఞప్తి గావించుచున్నారు. సభాధ్యక్షుని నామము ముందు తెలుపబడును.

కార్మిక, పారిశ్రామికుల పరిగణనము

మదరాసు ప్రభుత్వమువారు ఈకార్మికుల విషయమై రాయల్ కమిషను వారు చేసిన సిఫారసుననుసరించి పారిశ్రామిక, కార్మిక కుటుంబముల ఆదాయ వ్యయములను విచారించ బూనుకొనినారు. ప్రస్తుతమునకుమాత్రము యీపరిగణనము మద్రాసునగరములోనే జరుపబడును. తర్వాత క్రమముగా రాష్ట్రమండలి యితర పట్టణములలోను యీపరిగణనము జరుగును. ఈలెక్కలన్నియు సేకరించుటలో ఆయా కొలుసాక్ష్యములు [illegible]

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల స్వాతంత్ర్యము

చూచితిరా, ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థిసంఘము ననుభవించు స్వాతంత్ర్యము మన రాష్ట్రములో విశ్వవిద్యాలయములలోని విద్యార్థిసంఘములకు కొంత దీనికి అవసరములని తలచువిషయములను సత్య మైన పన్యాసములనుసరించి చర్చించుటకు స్వాతంత్ర్యమీలేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థి సంఘమువారు ప్రభుత్వమునకు రుచింపని తీర్మానము లనేకము చేయుచున్నారు. దీనికనిదర్శనముగా ౨౫ జనవరి ౧౯౩౪ తారీఖుగల ఆంధ్రపత్రికనుండి క్రిందివార్త నిటుపొందుపరచుచున్నాము.

విశాఖపట్నం, జనవరి ౨౫: -

ఆంధ్రవిశ్వకళాపరిషద్విద్యార్థిసంఘము, ప్రొఫెసర్ ముఖర్జీగారి అధ్యక్షత క్రింద, నిన్న మధ్యాహ్నము సమావేశమైనది. సమావేశములో ఇతరకార్యములు ప్రారంభింపకపూర్వము జె. ఎస్. ఆచార్యులుగారు [illegible] తీర్మానములను ప్రతిపాదించిరి.

మొదటితీర్మానము సాన్ముల, అభయంకరు, గిద్వాని [illegible] ఆకాలమరణమునకు పరితాపము [illegible] సంతాపము [illegible] ఆమోదించిరి.

[illegible] ప్రకటించిన క్షామమునుగూర్చి నివార [illegible] రెండవ తీర్మానము [illegible]

[illegible]

[illegible] గూర్చి జరుగుచున్న ఆంధ్రవిద్యార్థుల ప్రచారము [illegible] సాగించుచున్నది. శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఆంధ్రవిద్యార్థుల ప్రధానముగా, వారివారికున్నగౌరవము సమకూర్చుకొనుటకు కట్టెకృషిచేయవలెనని యీఆంధ్రయూనివర్సిటీ విద్యార్థులసంఘము ప్రార్థించుచున్నది. ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకుపూర్వము అత్యధికసంఖ్యాకులు ఆంధ్రులుగలయీప్రదేశము మద్రాసు రాష్ట్రములో చేరకుండా నుండవలెనని యీసంఘమువారు ప్రభుత్వమును కోరుచున్నారు. ఇదియు ఆమోదింపబడెను.

పిదప తెన్నేటి విశ్వనాథముగారు గృహపరిశ్రమలగూర్చి ఉపన్యసించిరి. గృహపరిశ్రమల వృద్ధియందుకును, లాభిష్ట మునుకొనలేకయున్న లెక్కలు మొదలగు పోటీని ఎదుర్కొనుటకును, విద్యార్థులెంతయో తగియున్నారని విశ్వనాథముగారు తెలిపిరి. యంత్రసాయముతో చేయబడు వస్తువులవల్ల నెంత నష్టము కాటిల్లబడుచుండెనో వివరించిరి. వారి ఉపన్యాసాంతమున విద్యార్థులు వేసినప్రశ్నల కుచిత ప్రత్యుత్తరము లొసగిరి.

తదనంతరము అధ్యక్షుడు ముఖర్జీగారు విద్యార్థుల కుపోద్ఘాతగావించెను. గ్రామపరిశ్రమలనుద్ధరించుటకై గాంధిగారు ఉద్యమించియున్న కార్యములకు మీపూర్తి తోడ్పాటొసగుడని ముఖర్జీగారు విద్యార్థులను గోరిరి.

కార్యదర్శి బలిజేపల్లి చంద్రశేఖర శాస్త్రిగారు సభాధ్యక్షునకును ఉపన్యాసకులకును వందనము లర్పించిన పిమ్మట ఆనాటిసభాకార్యము ముగింపునకువచ్చెను.

ఈవార్తలో ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థులరెండవ యిప్పటికే ప్రభుత్వమువారిచే అనుమానింపబడిన మహాత్ముని గ్రామపరిశ్రమోద్ధరణసంఘమునకు సహాయముచేయవలెనను ఉపన్యాసములు ప్రభుత్వమునకు యిష్టమైనవా! కావు. ఆంధ్రరాష్ట్రమున మనకేలయని మదరాసు ప్రభుత్వమువారు తలచుచున్నారు. ఆంధ్రరాష్ట్రము తప్పక కావలెనను తీర్మానము యిట్టిసందర్భములలో ప్రభుత్వమువారికిష్టమా?

మహమ్మదీయ మతాదాయశాసనము

మద్రాసురాష్ట్ర శాసనసభవారు జనవరి ౨౪ వ తేదిమధ్యాహ్నము సమావేశమైనప్పుడు మహమ్మదీయ మతాదాయ శాసనముగూర్చి చర్చజరిగెను. మదరాసురాష్ట్రములో మహమ్మదీయ మతసంస్థలనేకములుగలవనియు, వాటికి యీశాసనములచే ముట్టబడినవనియు, ఈసంస్థలు సరియగు పర్యవేక్షణ లేక దరిద్రము పొందుచుండుటవలన ఆదాయమంతయు సరిగా నుపయోగింపబడునట్లు చూచుటకై నిబంధనలవసరమనియు మహమ్మదీయసభ్యుడొకడు చిత్తుశాసనమును సమర్పించెను. ఈకోరబడినట్టి శాసనమునుచేయుటవలన హిందూమతాదాయ శాసనముచేసినందువల్ల హిందువులకు [illegible] ఒక్కహిందూసభ్యుడొకడు చెప్పెను. ఆయితే ఈశాసనము నుపపాదించినవారు కేంద్రశాసనము సామోదించుటకై తొందరపెట్టి మంత్రిపరిషత్తువారు యిట్టి శాసనమొకటి ఆవసరమా కాదా యనువిషయమును బాధితుల తెలిసికొనుటకు సాక్ష్యములు సేకరించవలెననియు, యెట్లైనను యిప్పుడు కాకపోయినను మరికొంతకాలమునకైనను శాసనమిట్టిది అవసరమని వాదించిరి.

ఇండియా ప్రత్తిపంట తగ్గించపనిలేదు

అమెరికా బెదిరింపు నిరర్థకము

(జి. డి. బిర్లాగారు)

క్రొత్తఢిల్లి, జనవరి ౧౯: —

"ఇండియా, తనప్రత్తి ఎగుమతులను తగ్గించుకొనక పోయినయెడల, తమప్రత్తిధరలు తగ్గించి అన్నిదేశములలోను తమప్రత్తితో నింపివైచి, ప్రత్తినిఎగుమతిచేయు ఇండియా మొదలగుదేశములు పోటీ గావించకుండునట్లు చేయుదుమని అమెరికా బెదిరించుచున్నది. కాని ఇండియా యీబెదిరింపును పాటింపవలసిన యవసరములేదు. అమెరికా చెప్పినట్లు చేయుటవలన లాభకరము గాదనుటకు, మొదటివిషయము ఎగుమతులు తగ్గించిన చాలప్రత్తి యిచ్చుటనే నిలువయుండుటవలన ధరలు తగ్గి ఆదేశప్రజలకు నష్టము కలుగును. అంతేకాని ప్రత్తిపంట [illegible] దేశముల కెక్కువధరలను పంపు అవకాశముతగ్గును.

ఇట్లుచేయుటకు అవసరముకాదనుట రెండవవిషయము అమెరికా బెదిరింపు [illegible] ఏలన ఇతరదేశములు [illegible]

[illegible] భారతదేశము [illegible] ప్రత్తి ఇక్కడ తక్కువ ధరకే ప్రత్తిని ఉత్పత్తిచేయుచున్నారు. కాబట్టి అమెరికా తనధరలు తగ్గించినప్పటికిని ఇండియా ప్రత్తికి అధ్యక్షత [illegible] అమ్మకమునకుగలదు. అమెరికా, ఆఫ్రికా, ఈజిప్టుదేశముల ప్రత్తులతో మనప్రత్తి పోటీచేయలేదు.

ఇక అచ్చటిమార్కెటులలో నమ్ముడుపోగా మిగిలిన ప్రత్తిలో, బట్టలుచేయుటకు అమ్ముడుపోవలెనుగాన అమెరికాతో అంకాష్మీరకొంత ప్రత్తిపోవలెనని యుండును. మిగిలినప్రత్తిని జపాను మొదలగు దేశములు అవసరముగ కొనుచున్నవి.

కాబట్టి ఇండియాప్రత్తి ఇట్లుతప్పక అమ్ముడుపోవు నిశ్చయముగలదు. ఎగుమతులను తగ్గించుకొనవలసిన అవసరమేమి, అమెరికాపోటీచేసినప్పుడు అమెరికా తనబెదిరింపును అమలులోపెట్టినను మనకుతగ్గిపోవునదేమి? ఏమియులేదు.

"ప్రపంచానకంతటికిని ఎక్కువగు ప్రత్తిని అమెరికా తయారుచేసినను, కాబట్టి ప్రత్తిఎగుమతులను, ప్రత్తిపంటను తగ్గించుకొనవలసిన అవసరము అమెరికాకే కలదు. ఇండియా తనప్రత్తిపంటను గాని, ప్రత్తిఎగుమతులను గాని తగ్గించవలెను. మాకు అమ్ముడుపోక మేము మాఎగుమతులను తగ్గించుకొనుచున్నాము. మీరు అమ్ముడుపోవుచున్నను మీరుకూడ తగ్గించుకొనవలెనని అమెరికాచెప్పుట హాస్యాస్పదము. అమెరికా బెదిరింపునకు మనము భయపడవలసిన అవసరమేలేదు. ఏలన, ఆప్రత్తి మనప్రత్తి వేరువేరురకములు గనుక వీటిరెండింటికి పోటీ రాదు."

నిర్బంధ ప్రారంభవిద్య

౨౩ జనవరి ౧౯౩౪ నాటి మద్రాసు శాసనసభా సమావేశములో నిర్బంధ ప్రారంభవిద్యనుగూర్చి చర్చింపబడిన చిత్తు శాసనము ఆమోదింపబడెను.

టర్కీ దేశపు యోధురాలు

టర్కీదేశమునకు స్వాతంత్ర్యము నొసగిన వారిలో సుప్రసిద్ధ స్త్రీయగు మాడం హాలిదేయుడిబ్, అనునామె ౧౯౩౪ జనవరి ౧౯వ తేదినాటి సాయంకాలము ఢిల్లీలోని జామియా మిల్లియాహాలులో గాంధిమహాత్ముని అధ్యక్షత క్రింద జరిగినబహిరంగసభలో "టర్కీలో ప్రాచీ ప్రతీచీసంఘర్షణముల" అనువిషయమునుగూర్చి ఉపన్యసించెను. ఇదివరకు ఆమె అనేక గొప్పగొప్ప నాయకులు వచ్చియుండిరి. ఈమెజీవితచరిత్ర యోధురాలిచరిత్రయే. ఆగోరా మహాసంగ్రామము సమయమున టర్కీదేశము స్వాతంత్ర్యము కొరకు పోరుచేయుచున్నప్పుడు ఈమె విస్తరమయ్యెను. అప్పుడు యీయోధురాలు కేమాల్ పాషతోకూడ ముందునకువచ్చి స్వాతంత్ర్యోద్యమమునందంతను తన ప్రతిభచే సంధించివేసెను.

టర్కీసుల్తానుయీమె మరణదోషిగానిర్ణయించెను. ఆమె యింగ్లండునకు పోయి రణరంగమునకు వచ్చెను. ఆమెయందువలన తన అన్నపానములను అవ టోలియాకుపోయి కేమాల్ పాషాతోకూడ దాగియుండవలసి వచ్చెను. యీప్రకారముగా యెన్నిరోజులు దాగియున్నను మంచికాలము వచ్చునంతవరకు నిపుడనంతమున ఆమెపోరాటము గతకాలముగదుపబడక తుదకువిజయమొంది పోరాటములో సుమీ స్వాతంత్ర్యము సిద్ధింపవలెనుపోరాడెను.

రాజపిప్పల సంస్థాన సంపత్తు

రాజపిప్పలసంస్థాన ప్రజామహాసభ పిప్పలసమీపమున పలాచారమ్లో జరిగెను. ఒకప్పుడు బొంబాయి శాసనసభలో సభ్యుడుగనుండిన రావుబహాదర్ డి. పి. దేశాయిగారు అధ్యక్షతవహించిరి. తమఅధ్యక్షోపన్యాసములలో వారుసంస్థానము నర్మదానదినీటికి ఆనకట్టకట్టి సంస్థానమందలి పొలములకు అనుకూలించునట్లు ఉపయోగించవచ్చునని వివరించిరి. పటేలుయుఆదేశముమందు విద్యుచ్ఛక్తి నదీని రాష్ట్రములో వివిధపరిశ్రమలస్థాపించునట్లు ప్రోత్సహింపవచ్చునని తెలిపిరి. రాజపిప్పలలో అడవులువిశేషముగ గలవు. ఈ అడవులసహాయముచే కొన్ని పరిశ్రమలు జీవించగలవనిరి. కాబట్టి పారిశ్రామిక రసాయనశాస్త్ర నిపుణుని ఒకనిని నియోగించుట చాలలాభకరమని వారు చెప్పిరి.

రాజపిప్పలయువజన మహాసభలోపదవి సంస్థానకారాగారసభ్యుడు రతన్ లాల్ యుండి. గాంధిగారు [illegible] సాంఘిక, మతసంస్కరణాభావములను ప్రవేశపెట్టుట అవసరమనిరి. జన్మమువల్లగాక [illegible] [illegible]

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

వాటాలుగా విభజింపబడిన మూలధనము	...	రూ. 3, ౩౬,౦౦,౦౦౦
చెల్లింపబడిన వాటాల మొత్తము	... ...	రూ. ౧, ౬౮ ,౦౦,౦౦౦
రిజర్వుఫండు	... ...	రూ. ౭౦,౦౦,౦౦

హెడ్ ఆఫీసు:— బొంబాయి

బ్రాంచీలు మ. ఘ. వ. నిజాంరాష్ట్రములోను హైదరాబాదు—దక్కనులో, సికింద్రాబాదులోను, ఔరంగాబాదులోను, జాల్నాలోను, షైలులోను, లాటూరులోను, రాయచూరులోను, వరంగల్లులోనుగలవు

ఇండియా అంతటను ౭౦ బ్రాంచి కార్యాలయములును, మరియు పే ఆఫీసులునుగలవు.

పబ్లిక్ డిపాజిట్లు మొదలైనవి రూ. ౨౫కోట్లకు మించియున్నవి. హైదరాబాదు కార్యాలయములో జెనానా స్త్రీలసౌకర్యమునకై పర్దాయేర్పాట్లుగల స్త్రీలశాఖయొకటి ప్రత్యేకముగా యేర్పరుచబడియున్నది. కాబట్టి జెనానా స్త్రీలిపుడు బ్యాంకుపనిని స్వయముగా జరుపుకొనవచ్చును. అన్నివిధముల వ్యాపారములను, బ్యాంకింగుపనియు జరుపబడును.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శశికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-2-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కాల్గు కబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము త్రూపుబజారు
హైదరాబాదు (దక్కన్).

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు: "మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 Reg. No. M. 2

STAMP

23

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy